



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

టీడీపీ కంచుకోట కుప్పం నియోజకవర్గం. పార్టీని 9 ఎన్నికల్లో గెలిపించిన ఘనత కుప్పానికే దక్కింది. ఇక్కడి ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. నీతి, నిజాయితీకి మారు పేరు కుప్పం ప్రజలు. అలాంటి నియోజకవర్గంలో వైసీపీ గూండాలు రెచ్చిపోతున్నారు. వారి ఆటలు ఇకపై సాగనివ్వం. ముఠా నాయకులను అణచివేసిన పార్టీ టీడీపీనే. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# కుప్పంలో లక్ష మెజారిటీ లక్ష్యం




- టీడీపీని నమ్ముకుంటే భవిష్యత్తు గ్యారెంటీ... వైసీపీ నమ్ముకుంటే జైలు గ్యారెంటీ
- కుప్పంను నేరస్థుల అడ్డాగా మార్చేశారు
- తీవ్ర వాదులు, ముఠా నాయకులను అణచివేసిన పార్టీ టీడీపీ
- రాష్ట్రంలో ఎంపీ కుటుంబానికే రక్షణ లేదంటే సామన్యుల పరిస్థితి ఏంటి?
- రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- సైకిల్ ముందు చక్రం సంక్షేమం.. వెనుక చక్రం అభివృద్ధికి గుర్తు
- దేశంలో ఆదర్శ నియోజకవర్గంగా కుప్పంను అభివృద్ధి చేస్తా
- పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ గెలవాలి
- పేదలను ధనికులను చేసే బాధ్యత తీసుకుంటా
- కుప్పం బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

11,12

## విజనరీకి, ప్రిజనరీకి
# తేడా గమనించండి!

- జగన్ పాలనలో కంపెనీలు పారిపోతున్నాయి
- రాష్ట్రాన్ని గంజాయి క్యాపిటల్ గా మార్చేశాడు
- అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ భృతి కల్పిస్తాం
- పరిశ్రమలు రప్పించి 20లక్షల ఉద్యోగాలిస్తాం
- హలో లోకేష్ కార్యక్రమంలో యువనేత లోకేష్



- వివరాలు లోపలి పేజీల్లో..



# బందర్ గజదొంగ

- బందరులో బడా దోపిడీ
- కన్నుపడితే కబ్జా
- శ్మశానాలనూ వదలని నీచం
- మాఫియా లీడర్లు సైతం ముక్కున వేలేసుకోవాల్సిందే
- రూ. 5 వేల కోట్ల అవినీతి సామ్రాజ్యం
- లూటీ కింగ్ పేర్ని నాని

13,14



## టీడీపీతోనే సంక్షేమానికి నాంది

3

చైతన్యరథం

# టీడీపీతోనే సంక్షేమానికి నాంది

- టీడీపీ ఆవిర్భావం నుంచి ఇక్కడ మన జెండానే ఎగురుతోంది
- నియోజకవర్గం అభివృద్ధి కావాలన్నా, మన పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా మనం గెలవాలి
- పార్టీలో చేరుతున్న వారిని మనస్ఫూర్తిగా టీడీపీ కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నా
- వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేయాలి
- పార్టీ అధినేత చంద్రబాబు పిలుపు
- టీడీపీలో చేరిన చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సురేశ్ బాబు, అనుచరులు, వందలాది వైసీపీ, కాంగ్రెస్ కార్యకర్తలు





టీడీపీ ఆవిర్భావం నుంచి కుప్పంలో పార్టీ జెండానే ఎగురుతోందని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో కుప్పం నియోజకర్గం అంటే ఒక గౌరవం ఉందన్నారు. దానిని నిలబెట్టేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. చిత్తూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సురేశ్ బాబు, తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి గురువారం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ సురేష్ తండ్రి దొరస్వామి తాను ఒకేసారి ఎమ్మెల్యేలయ్యామన్నారు. సంపద సృష్టించటం ఆ సంపదను పేదలకు పంచడం తెలిసిన పార్టీ టీడీపీ అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్ల నిర్మాణం, జనతా వస్త్రాలు వంటి సంక్షేమ పథకాలకు నాంది పలికింది తెలుగుదేశం పార్టీ అన్నారు. ఐటీని అందిపుచ్చుకొని సంపద సృష్టించామన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. నీతి నిజాయితీకి మారుపేరు కుప్పం ప్రజలు. అలాంటి వారి మధ్య నేడు రౌడీలు పేట్రేగిపోతున్నారు. నా దగ్గర మీ రౌడీయిజం చెల్లదు. తీవ్రవాదులపై పోరాడిన పార్టీ, రౌడీలను తుదముట్టించిన పార్టీ టీడీపీ అన్నారు. కుప్పంలో వైసీపీ గూండాలు బహిరంగంగా ఒక వ్యక్తిపై దాడులు చేయటం ఓ వీడియోలో చూసి చలించి పోయా.అసలు వీళ్లుమనుషులా.. రాక్షసులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉండి ఉంటే మూడేళ్లలోనే హంద్రీనీవా పూర్తయ్యేదన్నారు. ఇక్కడ 95 శాతం పూర్తైన హంద్రీనీవా పూర్తి చేయలేక పోయారు. నేనుంటే 3 ఏళ్లలోనే పూర్తిచేసి నీళ్లిచ్చేవాడినన్నారు. పార్టీకోసం, ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలను ఆదుకునే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. పేదల్ని ధనికుల్ని చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. నాడు దీపంపథకం కింద మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. కాలేజీ సీట్లలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి మగవారితో సమానంగా విద్యలో ప్రోత్సహించాం, ఆడబిడ్డల్ని మహా శక్తిగా రూపొందించేందుకే 'మహాశక్తి' పథకం తెచ్చాం. ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తాం, ఇంట్లో ఎంతమంది చదువకునే పిల్లలుంటే అందరికీ 'తల్లి కి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలిస్తామన్నారు. యువతకు రూ.3వేల నిరుద్యోగభృతి ఇస్తాం, 20లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తామన్నారు. బీసీల రక్షణకు ప్రత్యేకచట్టం తీసుకొస్తామన్నారు. కుళాయి ద్వారా ప్రతిఇంటికి సురక్షితమైన మంచినీరు అందిస్తామన్నారు. పేదల్ని ధనికులుగా చేస్తాం. ద్రవిడ యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలివ్వ లేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉంది. ఉద్యోగులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే మళ్లీ టీడీపీ గెలవాలి. ఎన్నికలు 9నెలలే ఉన్నాయి, మీరంతా ప్రజలు, పార్టీ కోసం పనిచేయండి, మిమ్మల్ని ఆదుకునే బాధ్యత టీడీపీది. గత 35ఏళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వచ్చే 5 ఏళ్లలో చేసిచూపిస్తా." అని చంద్రబాబు స్పష్టంచేశారు.





చైతన్యరథం

# విజనరీకి, ప్రిజనరీకి తేడా గమనించండి!



ఆత్మకూరు: యువత భవిత కోసమే నేను యువగళం మొదలుపెట్టాను. చంద్రబాబు గారి పాలనలో ఏపి జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా ఉంది, జగన్ పాలనలో ఏపి గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా మారిపోయిందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం బొమ్మవరం క్యాంప్ సైట్ లో హలో లోకేష్ పేరుతో యువతతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... పరిపాలన ఒకే చోట... అభివృద్ది వికేంద్రీకరణ మా నినాదం. అభివృద్ది వికేంద్రీకరణ చేసి చూపించింది టిడిపి. విజనరీ పాలనలో హెచ్సిఎల్, కాండ్యుయెంట్, కియా, టిసిఎల్, డిక్షన్ లాంటి కంపెనీలు వచ్చాయి. ప్రిజనరి పాలనలో కంపెనీలు ఇతర రాష్ట్రాలకు పారిపోయాయి. ఫాక్స్ కాన్, రిలయన్స్, అమర్ రాజా లాంటి కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. జగన్ ది ఫ్యాక్షన్ మెంటాలిటీ అందుకే సిఎం గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మంచి పని చెయ్యకుండా ప్రజా వేదిక కూల్చాడు. ఆయన ఇచ్చే పప్పు, బెల్లం పై ఆయన చెప్పు చేతల్లో ఉండాలి అనుకోవడమే జగన్ ఫ్యాక్షన్ మెంటాలిటీ. కంపెనీలు తీసుకొచ్చి, అందరికి ఉద్యోగాలు కల్పించాలి, రాష్ట్రం అభివృద్ధి చెంది అందరూ సొంత కాళ్ళ పై నిలబడాలి అనుకునేది విజనరీ చంద్రబాబు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫైబర్ గ్రిడ్ ని పటిష్టంగా అమలు చేసి అన్ని గ్రామాలకు తక్కువ ధరకే హై స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తాం. తద్వారా వర్క్ ఫ్రం హెూమ్ కల్చర్ అభివృద్ధి చేస్తాం.

## అధికారంలోకి వచ్చాక గంజాయిపై యుద్ధం

వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబే గంజాయి డాన్. ఇతర రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తుంది వైసిపి నాయకులే. సే నో టూ గంజాయి. గంజాయి వద్దు బ్రో. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి పై యుద్ధం ప్రకటిస్తాం. గంజాయి సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గంజాయి డిఎడిక్షన్ సెంటర్లు జగన్ మూసేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని తెరిచి గంజాయి కి బానిసలు అయిన వారిని దానినుండి బయటకు తీసుకొస్తాం. ప్రిజనరీ పాలనలో గంజాయి, జే బ్రాండ్ లిక్కర్, ఇసుక మాఫియాలు పేట్రేగిపోతున్నాయి.

## 8.32లక్షల ఉద్యోగాలిచ్చాం!

టిడిపి అధికారంలోకి ఉన్నపుడు రాయలసీమను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ హబ్ గా తీర్చిదిద్దాం. విశాఖ కి ఐటీ కంపెనీలు తీసుకొచ్చాం. ఒక్కో జిల్లా ని ఒక్కో రంగంలో అభివృద్ధి చెయ్యాలి అనే లక్ష్యంతో పనిచేశాం. టిడిపి హయాంలో 8.32 లక్షల ఉద్యోగాలు కల్పించాం. డిఎస్సీ ద్వారా 32 వేల మందికి ఉద్యోగాలు కల్పించాం. టిడిపి హయాంలో 6 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిందని వైసిపి ప్రభుత్వం మండలి సాక్షి గా ప్రకటించింది. స్వయం ఉపాధి లో మరో 2 లక్షల ఉద్యోగాలు కల్పించాం. డిఎస్సీ ద్వారా 32 వేలు అన్ని కలిపి 8.32 లక్షల ఉద్యోగాలు ఐదేళ్లలో ఇచ్చాం. పాలి చ్చే ఆవు వద్దనుకొని తన్నే దున్నపోతు ని తెచ్చుకున్నారు. జగన్ యువత ను చీట్ చేశాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేసాడు. మెగా డిఎస్సీ ఏర్పాటు చేస్తానని మోసం చేశాడు జగన్. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. ప్రతి ఏడాది 6500 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తానని జగన్ మోసం చేసాడు.

## 20లక్షల ఉద్యోగాలిస్తాం!

టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి లో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చెయ్యాల్సిన దుస్థితి మనకెందుకు? ఐదేళ్లు మాకు ఇవ్వండి ఇతర రాష్ట్రాల వారు మన రాష్ట్రానికి ఉద్యోగాల కోసం వచ్చేలా చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గంలో ఐటి ఉద్యోగాలు కల్పించే విధంగా రూరల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. తక్కువ ఖర్చుతో కంపెనీలు రూరల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసేలా ప్రోత్సాహం అందిస్తాం.

తద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగాలు వస్తాయి. నియోజకవర్గ స్థాయిలో ఐటి ఉద్యోగాలు కల్పించాలి అనే లక్ష్యంతో పని చేస్తాం.

## ఫీజు రీఎంబర్స్ మెంట్ పునరుద్దరిస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్య పథకం అమలు చేస్తాం. జగన్ రద్దు చేసిన పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరిగి అమలు చేస్తాం. పోలీసు శాఖ కి నిధులు పెంచాలి. పోలీసు శాఖని బలోపేతం చేస్తాం. పోలీసు శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తాం. యూపిపిఎస్సిసి తరహాలో ఏపిపిఎస్సీ ని పటిష్ఠ పరుస్తాం. రాజకీయ జోక్యం లేకుండా చేస్తాం. రాజకీ య పునరావాస కేంద్రంలా కాకుండా అవసరమైతే చట్టం మారుస్తాం. జిల్లాల విభజన శాస్త్రీయ పద్ధతిలో చెయ్యలేదు. రాజకీయాల కోసం జిల్లాలు విభజించారు. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా జిల్లాల విభజన చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగిన తప్పులు సరి చేస్తాం. జిల్లాలకి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు, ఇతర కాలేజీలు ఏర్పాటు చేస్తాం.

## కెజి టు పిజి సిలబస్ ప్రక్షాళన చేస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ టూ పీజీ సబ్జెక్ట్ మొత్తం ప్రక్షాళన చేస్తాం. జాబ్ రెడీ యూత్ ని సిద్ధం చేస్తాం. డిఎస్సీ నిర్వహించి పెండింగ్ టీచర్ల పోస్టులు భర్తీ చేస్తాం. జగన్ కి స్కిల్ డెవలప్మెంట్ ఏ శాఖ కిందకి వస్తుందో కూడా తెలియదు. అక్కడ పని చేసే వారిపై ఒత్తిడి చేసి నాపై కేసు పెట్టాలని చూసారు. నేను ఏ తప్పు చెయ్యలేదు కాబట్టి ఏమి పీకలేకపోయారు. టిడిపి అధికారంలోకి వచ్చిన స్కిల్ డెవలప్మెంట్ పటిష్టంగా అమలు చేస్తాం. కాలేజీ - కంపెనీ కనెక్ట్ తీసుకొస్తాం. కెరియర్ కౌన్సిలింగ్ ఇప్పిస్తాం. కెరియర్ కౌన్సిలర్స్ ని ఏర్పాటు చేస్తాం. ఏ రంగంలోకి వెళ్తే ఎటువంటి అవకాశాలు ఉంటాయి అనేది కెరియర్ కౌన్సిలర్స ద్వారా గైడెన్స్ ఇప్పిస్తాం.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకి టిడిపి హయాంలో భద్రత ఉండేది. క్రమం తప్పకుండా జీతాలు ఇచ్చే వాళ్ళం, జీతాలు పెంచాం. ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను జీతాలు ఇవ్వకుండా వేధిస్తుంది.

(మిగతా వివరాలు 5వ పేజీలో)





చైతన్యరథం

# విజనరీకి, ప్రిజనరీకి తేడా గమనించండి!













### నిరుద్యోగ భృతి ఇస్తాం

అధికారంలోకి వచ్చాక సోమశిల ముంపు బాధితులకు న్యాయం చేస్తాం. బ్యాక్ లాగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. మొదటి వంద రోజుల్లోనే నిరుద్యోగ భృతి రూ.3 వేలు అందజేస్తాం. అన్ని కులాల కార్పొరేషన్లు బలోపేతం చేస్తాం. స్వయం ఉపాధికి సాయం అందిస్తాం. ఎస్సీ, ఎస్టీ యువత ను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తాం. జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో దళితులకు రక్షణ లేదు. సిఎం సొంత నియోజకవర్గం పులివెందుల లో దళితుడు జంద్యాల కృష్ణయ్య ను కొట్టి చంపేశారు. పులివెందుల లో నాగమ్మ అనే దళిత మహిళ ను అత్యాచారం చేసి చంపేశారు. టిడిపి దళిత నాయకులు పోరాడితే వారి పై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన దుర్మార్గపు పాలన జగన్ ది. ఇప్పుడు నాగమ్మ కుటుంబాన్ని మాయం చేశారు. విజనరీ కి ప్రిజనరి కి యువత తేడా తెలుసుకోవాలి. విజనరీ చంద్రబాబు గారి పాలనలో కియా మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్, సెల్ ఫోన్ మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్, టివి మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్.

### రేపటితరానికి వారధి లోకేష్: రాంనారాయణరెడ్డి

50 శాతం కి పైగా ఆత్మకూరు యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లి పనిచేస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పించాలి. పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకొచ్చి స్థానికంగా ఉద్యోగాలు కల్పించాలి. అందరూ ఊర్లు ఖాళీ చేసి వెళ్తున్నారు. కేవలం వృద్ధులు మాత్రమే ఉంటున్నారు. ఆత్మకూరు లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి అనే కల ఎప్పటి నుండో ఉంది. లోకేష్ రేపటి తరానికి వారధిగా ఉండాలి అని కోరుకుంటున్నాను.

### లోకేష్ ఎదుట యువతీయువకుల ఆవేదన

జగన్ పాలనలో జాబ్ క్యాలెండర్ విడుదల కాలేదు, పరిశ్రమలు రావడం లేదు. రాష్ట్రంలో ఐటి కంపెనీలు లేక ఇతర రాష్ట్రాలు వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు యువతీయువకులు ఆవేదన వ్యక్తంచేశారు. జగన్ పాలనలో విదేశీ విద్య పథకం రద్దు చేశారు. ఏపిలో డ్రగ్స్, గంజాయి వినియోగం



పెరిగిపోయింది. ఆత్మకూరు నియోజకవర్గానికి వచ్చిన సెంచరీ ప్లై వుడ్ పరిశ్రమను జగన్ వేరే చోటకి తరలించారు. జగన్ పాలనలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఆత్మకూరు లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చెయ్యాలి. జగన్ పాలనలో స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేసారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వడం లేదు.సోమశిల ముంపు బాధితులకు ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వం ఫైబర్ గ్రిడ్ పథకాన్ని నిర్వీర్యం చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఆదుకోండి.







చైతన్యరథం

# ఆత్మకూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా యువగళం!

దారిపొడవునా జనం నీరాజనాలు... వినతుల వెల్లువ ఆప్యాయంగా పలకరిస్తూముందుకు సాగిన యువనేత

ఆత్మకూరు: అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగుతోంది. 127వరోజు పాదయాత్ర ఆత్మకూరు నియోజకవర్గం బొమ్మవరం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. అడుగడుగునా ప్రజలు యువనేతకు నీరాజనాలు పడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. అందరి సమస్యలు ఓపిగ్గా విన్న లోకేష్ మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. పాదయాత్ర దారిలో మహిళలు, యువకులు, వివిధవర్గాల ప్రజలు యువనేతను కలిసి సమస్యలను విన్నవించారు. బొమ్మవరం క్యాంప్ సైట్ యువత, పాస్టర్లతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. చిలకలమర్రిలో భవిష్యత్తు కు గ్యారంటీ పేరుతో యువనేత కరపత్రాలు పంపిణీ చేశారు. మహానాడు వేదికగా పార్టీ అధినేత ప్రకటించిన హామీలను ప్రజలకు వివరించారు. మహిళలు, యువత,



వృద్ధులు, రైతులకు ఇచ్చిన ప్రతి హామీని చెబుతూ అధికారంలోకి వచ్చాక అమలుచేసి తీరుతామని అన్నారు. గౌరవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బొమ్మవరం, గుడిగుంట, చిలకలమర్రి, మంగుపల్లి, కామిరెడ్డిపాడు, గౌరవరం మీదుగా అనంతసాగరం శివారు క్యాంప్ కు చేరుకుంది. 127వరోజున యువనేత లోకేష్ 12.9 కి.మీ. దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయత్ర 1623.9 కి.మీ. మేర పూర్తయింది.













# యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

## కరెంటు బిల్లు షాక్ కొడుతుందయ్యా!

- లోకేష్ ఎదుట ఓ మహిళ ఆవేదన



వైసిపి ప్రభుత్వం వచ్చాక కరెంటు బిల్లు షాక్ కొడుతోందని యువనేత లోకేష్ ఎదుట ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. గౌరవరానికి చెందిన రమణమ్మ అనే మహిళ పాదయాత్రదారిలో యువనేత లోకేష్ ను కలిసి ఈనెలలో వచ్చిన బిల్లుతోపాటు గతంలో వచ్చిన బిల్లును చూపించింది. ఇంటిలో రెండు లైట్లు, ఒక ఫ్యాన్ మాత్రమే ఉన్నాయి. గతంలో నెలకు 180రూపాయలు మాత్రమే వచ్చేది. ఇప్పుడు రూ.480 వచ్చింది. రీడింగ్ తీసే వాడ్ని అడిగితే మాకు తెలియదు, ప్రభుత్వం చెప్పిన ప్రకారమే బిల్లు తీస్తున్నామంటున్నారు. వ్యవసాయం గిట్టుబాటు లేక నానా అగచాట్లు పడుతున్నాం. మూలిగే నక్కమీద తాటిపండు మాదిరిగా కరెంటు బిల్లు, ఇంటిపన్నులు పెంచేస్తే మేం ఎలా బతకాలయ్యా అంటూ వాపోయింది. ఫ్యాన్ ను పర్మినెంట్ గా స్విచ్ఛాఫ్ చేయడమే ఈ సమస్యకు పరిష్కారం, ఒక్క ఏడాది ఓపిక పట్టండి... రాబోయే చంద్రన్న ప్రభుత్వం మీకు ఉపశమనం కలిగిస్తుందని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు.

## గ్రామ సమస్యలు గాలికొదిలేశారు!

-రాజయ్య, పిల్లలమర్రి గ్రామం, ఆత్మకూరు నియోజకవర్గం.

మా గ్రామం సెంటర్‌లో ట్రాన్స్ ఫార్మర్ ఉంది. అది చిన్న పిల్లలకు అందే అంత ఎత్తులో ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది. దీనిపై అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మా గ్రామంలో డ్రైనేజిలన్నీ చెత్త, చెదారంతో పూడిపోయాయి. 4 ఏళ్లుగా మా సమస్యల్ని పట్టించుకునేవారు లేరు. మురుగు నీరు రోడ్లపై పారుతోంది. పారిశుద్ధ్యాన్ని ఎవరూ పట్టించుకోవడంలేదు.

## మంచినీళ్లు కొనుక్కొని తాగుతున్నాం.

-పాలూరి వెంకటేశ్వర్లు, గౌరవరం, ఆత్మకూరు నియోజకవర్గం.

మా గ్రామంలో తాగునీరు, మంచినీరు లేదు. 20 లీటర్ల క్యాన్ 5రూపాయలు పెట్టి కొనుక్కోవాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తయినా, నాలుగేళ్లలుగా ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉంచారు. మా గ్రామంలో 100 మంది ఇళ్లస్థలాలిచ్చి పెండింగ్ లో పెట్టారు. టిడిపివాళ్లను ఏరివేసి వాలంటీర్లకు, కార్యకర్తలకు ఇచ్చుకున్నారు. అదేమని అడిగితే దిక్కున్నచోట చెప్పుకోండని అంటున్నారు.

## జగన్ మాట తప్పారు!

- జైకార్, పాస్టర్, ఆత్మకూరు

పాస్టర్లకు ఎన్నికల ముందు నెలానెలా రూ.5 వేలు గౌరవ వేతనం ఇస్తానని జగన్ హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో పాస్టర్లు అందరం జగన్ గెలుపునకు పని చేశాం. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత అందరికీ కాకుండా కొందరికి మాత్రమే అమలు చేశారు. నాకు ఏడాది పాటు ఇచ్చారు..ఆరు నెలల క్రితం తొలగించారు. ఒక సంవత్సరం ఒకరికి ఇస్తే.. మరొక సంవత్సరం రాదు. నిరంతరంగా ఇవ్వడం లేదు. జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పారు.

చైతన్యరథం

# చర్చిల్లో విభేదాలు సృష్టించి లబ్ధికి జగన్ యత్నం!

- జగన్ పాలనలో పాస్టర్లు కూడా బాధితులే
- అధికారంలోకి వచ్చాక పాస్టర్లకు శాశ్వత లైసెన్సులు
- పాస్టర్లతో ముఖాముఖిలో యువనేత లోకేష్
- మేం ఏపార్టీకి కొమ్ముకాయం, న్యాయం పక్షనే ఉంటాం
- జగన్ నమ్మించి మోసంచేశారని పాస్టర్ల ఆవేదన



ఆత్మకూరు: జగన్ కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. చర్చిల్లో విభేదాలు సృష్టించి లబ్ధి పొందాలని చూస్తున్నారని టిడిపి యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. బొమ్మవరం శివారు క్యాంప్ సైట్ లో పాస్టర్లతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మైనార్టీ కార్పొరేషన్ నుండి క్రైస్తవ కార్పొరేషన్ విభజిస్తేనే క్రైస్తవులకు న్యాయం జరుగుతుంది. టిడిపి హయాంలో కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు కి సహాయం చేసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు కి సాయం చేస్తాం. చర్చిల నిర్మాణానికి సహాయం చేస్తాం. మౌలిక వసతులతో కూడిన ప్రత్యేక  స్మశానాలు ఏర్పాటు చేస్తాం. జరుసలేం యాత్ర కు సబ్సిడీ పెంచుతాం. హెల్త్ కార్డులు, చనిపోతే 10 లక్షల ఆర్థిక సాయం కుటుంబానికి అందిస్తాం. ఇండిపెండెంట్ చర్చిలు, పాస్టర్ల కు గౌరవ వేతనం పక్కాగా అందిస్తాం. పాస్టర్లు పెళ్లిళ్లు చేసే విధంగా పర్మినెంట్ లైసెన్స్ ఇస్తాం. జగన్ తెచ్చిన మూడేళ్ల నిబంధన ఎత్తేస్తాం. బైబిల్ కాలేజ్ ఏర్పాటుకి సహకరిస్తాం. పాస్టర్ల కు గుర్తింపు కార్డులు అందజేస్తాం. క్రిస్మస్ ఘనంగా జరిపేందుకు సహకరిస్తాం.

**అపోహలు నమ్మొద్దు... టిడిపి అందరిదీ!**

ఏ మతాన్ని మేము చిన్న చూపు చూడం. జగన్ సృష్టించే అపోహలు నమ్మొద్దు. దళిత క్రైస్తవులకు లబ్ధి చేకూరేలా టిడిపి గతంలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నాం. మొదటి సారి సిఎం అయినప్పుడే చంద్రబాబు గారు చర్చిల నిర్మాణానికి సహాయం చేశారు. పాస్టర్లు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. జగన్ పాలనలో పాస్టర్ల కి కనీస గౌరవం లేదు. జగన్ పాలనలో క్రైస్తవులు కూడా బాధితులే. జగన్ పాలనలో పాస్టర్ల మీద దాడులు జరుగుతున్నాయి. చర్చిల్లో విబేధాలు సృష్టిస్తున్నారు. క్రిస్టియన్ల సమస్యలు పరిష్కారం కోసమే టిడిపి క్రిస్టియన్ సెల్ ని బలోపేతం చేస్తున్నాం. టిడిపి హయాంలో ఏ మతం పైనా దాడులు జరగలేదు. గుడి పై దాడి జరిగినప్పుడు చంద్రబాబు గారు వెళితే కొంత మంది విమర్శించారు. ఏ మతం మీద దాడి జరిగినా మొదట స్పందించేది చంద్రబాబు గారు.  బిజెపి తో పొత్తులో ఉన్నప్పుడే క్రిస్మస్ కానుక ఇచ్చాం. హైదరాబాద్ లో మత ఘర్షణలు జరిగినప్పుడు వాటిని కంట్రోల్ చేసింది చంద్రబాబు గారు. టిడిపి అధికారంలోకి వచ్చాక క్రైస్తవ సోదరుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటాం.

**జగన్ నమ్మించి మోసంచేశారు!**
**ముఖాముఖి సమావేశంలో పాస్టర్ల ఆవేదన**

జగన్ పాస్టర్ల కు గౌరవ వేతనం ఇస్తామని మోసం చేశారు. ఆత్మకూరు లో కేవలం ఇద్దరికి మాత్రమే ఇస్తున్నారు. అందులో మూడు నెలల నుండి ఒకరికి రావడం లేదని పాస్టర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ముఖాముఖి సమావేశంలో యువనేత ఎదుట వారు తమ సమస్యలను తెలియజేస్తూ... లక్షకు పైగా ఇండిపెండెంట్ పాస్టర్లు ఉన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందడం లేదు. మమ్మల్ని రాజకీయంగా వాడుకొని జగన్ మోసం చేశారు. 10 వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తే తప్ప బ్రతకలేని పరిస్థితి. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేయాలి. ఇళ్లు నిర్మించి పాస్టర్ల కాలనీలు ఏర్పాటు చేయాలి. చర్చిల నిర్మాణం కోసం 5 సెంట్ల భూమి కేటాయించాలి. చర్చిల అభివృద్ధి కి జగన్ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదు. పాస్టర్ల ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. క్రిస్టియన్లు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. పర్మినెంట్ మ్యారేజ్ లైసెన్స్ జగన్ ప్రభుత్వం రద్దు చేసి ఇప్పుడు కేవలం మూడేళ్లకు రెన్యువల్ చేసుకోవాలి అని నిబంధన పెట్టింది. ప్రత్యేక స్మశానాలు లేక ఇబ్బంది పడుతున్నాం. హెల్త్ ఇన్సూరెన్స్ లేక ఇబ్బంది పడుతున్నాం.

**చర్చిల నిర్మాణానికి రూపాయి కూడా ఇవ్వలేదు!**

క్రిస్టియన్ ఇళ్ళల్లో పెళ్లిలకు లక్ష రూపాయిలు ఆర్థిక సాయం చేస్తామని చెప్పి జగన్ మాటతప్పారు. చనిపోతే ప్రభుత్వం నుండి కుటుంబానికి ఎటువంటి సాయం అందడం లేదు. క్రిస్టియన్, మైనార్టీ బోర్డు ద్వారా మాకు ఎటువంటి న్యాయం జరగడం లేదు. దీనిని విడదీసి పెడితే మాకు న్యాయం జరుగుతుంది. చర్చిల నిర్మాణం జగన్ ప్రభుత్వం ఈ రోజు వరకూ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా లక్ష రూపాయిలు వరకూ బ్యాంకు రుణాలు అందేలా చూడాలి. జెరూసలేం యాత్ర కు ఆర్థిక సాయం అందించాలి. గత ప్రభుత్వం ఇచ్చిన క్రిస్మస్ కానుక కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. పాస్టర్ల కు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. జగన్ మాట తప్పాడు... మడమ తిప్పాడు. జగన్ పాలనలో పాస్టర్ల కు కనీస గౌరవం దక్కడం లేదు. మేము ఏ పార్టీకి చెందిన వాళ్లం కాదు. మేము న్యాయం వైపు నిలబడతాం. క్రిస్మస్ కార్యక్రమానికి జగన్ ప్రభుత్వం ఎటువంటి సాయం ఇవ్వడం లేదు. ప్రార్థనలు నిర్వహించే సమయంలో కొన్ని సార్లు మాపై దాడులు జరుగుతున్నాయి. మాకు రక్షణ కల్పించాలి.







చైతన్యరథం

# యువనేత ముందు వినతుల వెల్లువ

### వైసిపి నేతలు కక్షగట్టి వేధిస్తున్నారు!

**యువనేత లోకేష్ ఎదుట మైనారిటీ కార్యకర్త ఆవేదన**

వైసిపినేతలు తనను కక్షగట్టి వేధిస్తున్నారని సంగం మండలం పడమటి నాయుడుపాలెంకు చెందిన షేక్ రసూల్ ఆవేదన వ్యక్తంచేశాడు. బొమ్మవరం క్యాంప్ సైట్ లో లోకేష్ ను కలిసి తమ గోడు విన్పిస్తూ... 2020లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నేను. నా భార్య నామినేషన్లు వేస్తే. వైసిపినేతలు వత్తిడి చేసి ఉపసంహరింపజేశారు. ఆ తర్వాత 2021 మే 2వ తేదీన చింతకాయల ఆదిలక్ష్మి అనే మహిళతో రేప్. హత్యాయత్నం కేసులు బనాయించారు.దీనిపై నేను చంద్రబాబు గారిని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి నా కష్టాలు చెప్పుకున్నాను. అనంతరం పార్టీ పెద్దలు నాకు అండగా నిలిచి బెయిల్ ఇప్పించి బయటకు తీసుకొచ్చారు. మాపై కేసు పెట్టిన మహిళను బెదిరించినట్లు మరోసారి మాపై అక్రమంగా కేసు పెట్టించి వేధిస్తున్నారు. నా తల్లి షేక్ బీబీ జాన్ (80సం.లు) వీధి కుళాయి వద్ద దాడిచేసి గాయపర్చారు. వైసీపీ నాయకులు మా కుటుంబాన్ని కక్షగట్టి వేధిస్తున్నారని చెప్పాడు. అధైర్య పడొద్దని. పార్టీ అండగా నిలుస్తుందని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు.

### వైకాపా నేత కొడుకు కులంపేరుతో దూషించాడు

**-జంగం దేవేంద్రకుమార్, నాగులవెల్లటూరు, చేజర్ల మండలం.**

2022 నవంబర్ 29న వైకాపా నాయకుడికి కొడుకు దవుపాటి రవితేజ అయ్యప్పమాలలో ఉన్న నన్ను కులంపేరుతో దూషించి, మీ దిక్కున్న చోట చెప్పుకోండని అన్నాడు. ఆ తర్వాత నేనే మా గ్రామస్తుల సహకారంతో చేజర్ల పోలీస్ స్టేషన్ లో రవితేజపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాను. పోలీసులు నేటికీ నిందితుడిపై చర్యలు తీసుకోలేదు.మీరు మాకు న్యాయందని కోరాడు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులను వేధించిన వైసిపినేతలపై కఠిన చర్యలు తీసుకుంటానని లోకేష్ హామీ ఇచ్చారు.

### యువనేతను కలిసిన గుడిగుంట గ్రామస్తులు

ఆత్మకూరు నియోజకవర్గం గుడిగుంట గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు.సోమశిల ఉత్తర కాల్వ నుంచి కేతమన్నేరు వాగులో నీరు కలిసే చోట చెక్ డ్యామ్ నిర్మించాలి.దీనిద్వారా 5 గ్రామాల ప్రజలకు నీటిసమస్య తీరుతుంది.సోమశిల నుండి నాయుడుపల్లి ఫస్ట్ ఫేజ్ హైలెవల్ కెనాల్ పనులు కొన్నేళ్లుగా నిలిచిపోయాయి.కాలువ పనులు పూర్తి చేస్తే మా పంచాయతీకి తాగు. సాగు నీరు దొరుకుతుంది.సోమశిల ఉత్తర కాలువ 12-090 నుంచి 13-650 వరకు తారు రోడ్డు నిర్మిస్తే. కాల్వకు ఇరువైపులా రవాణా సౌకర్యం ఏర్పడుతుంది.మా గ్రామంలో స్కూల్ భవనం లేక పంచాయతీ భవనంలో పాఠశాల నడిపిస్తున్నాం.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనర్ ఇరిగేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారు.గత టిడిపి ప్రభుత్వంలో నీరు-చెట్టు పథకం కింద నీటిసంఘాల ద్వారా 18,265 కోట్లు వెచ్చించి. చెక్ డ్యామ్ ల నిర్మాణం. చెరువుల్లో పూడికతీత. గొలుసుకట్టు చెరువుల అభివద్ధికి కృషిచేశాం.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని రద్దుచేయడమేగాక. గతంలో చేసిన పనులకు సంబంధించి రూ.1277 కోట్లు పెండింగ్ లో పెట్టి రైతులను వేధించింది.చివరకు సంబంధిత బిల్లుల కోసం తెలుగుదేశం పార్టీ హైకోర్టులో న్యాయపోరాటం చేసింది.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటిసంఘాలను బలోపేతం చేసి. మైనర్ ఇరిగేషన్ అభివృద్ధికి చర్యలు చేపడతాం.సోమశిల ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ పనులను పూర్తిచేసి ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరుస్తాం.



### మంగుపల్లి గ్రామస్తులు...

ఆత్మకూరు నియోజకవర్గం మంగువల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు.అనంతసాగరం చెరువును ఆనుకుని నాలుగు గ్రామాల వారికి పట్టా భూములున్నాయి.చెరువు నిర్మాణకర్తలు దీనిపై అలుగు నిర్మించారు.నేటి పాలకులు అలుగు ఎత్తును పెంచారు.దీంతో చెరువును ఆనుకుని ఉన్న భూములు మునిగిపోతున్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక పొలాలు మునిగిపోకుండా అలుగు ఎత్తు తగ్గించాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రశాంతంగా జీవించడం వైసిపి నేతలకు ఇష్టం లేదు.లేని సమస్యలు సృష్టించడం. పరిష్కారం పేరుతో సెటిల్మెంట్లు చేయడం వారికి అలవాటుగా మారింది.తమ స్వార్థ ప్రయోజనాలకోసం రైతులను ఇబ్బందుల పాల్జేయడం దుర్మార్గం.టిడిపి అధికారంలోకి వచ్చాక రైతుల పొలాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

### కామిరెడ్డిపాడు గ్రామస్తులు....

ఆత్మకూరు నియోజకవర్గం కామిరెడ్డిపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు.అనంతసాగరం చెరువు అలుగు ఎత్తు పెంచడంతో మా పొలాలు ముంపునకు గురయ్యాయి.దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలుగు ఎత్తు తగ్గించాలి.లిఫ్ట్ ఇరిగేషన్ రిపేరు రావడంతో నిరుపయోగంగా మారింది.రిపేరుకు కావాల్సిన ఎస్టిమేషన్ వేసి టెండర్ పిలవకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

ముఖ్యమంత్రి జగన్. ఆయన సామంతరాజులకు దాచుకోవడం, దోచుకోవడం తప్ప రైతుల ఇబ్బందులు పట్టడం లేదు.రైతుల కోసం కోట్లాదిరూపాయలతో గత ప్రభుత్వ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ఏర్పాటు చేస్తే నిర్వహణ నిధులు. కరెంటు బిల్లులు కట్టకుండా జగన్ ప్రభుత్వం నిరుపయోగంగా మార్చింది.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలన్నింటినీ తిరిగి వినియోగంలోకి తెచ్చి, రైతుల కష్టాలు తీరుస్తాం.రైతులకు ఇబ్బంది లేకుండా అనంతసాగరం అలుగు ఎత్తు సమస్యను పరిష్కరిస్తాం.

### గౌరవరం గ్రామస్తులు...

ఆత్మకూరు నియోజకవర్గం గౌరవరం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు.టీడీపీ అధికారంలో ఉండగా మా గ్రామశివార్లలో ఉన్న స్థలాన్ని 63 మంది బీసీలకు ఇచ్చారు.అక్కడ కరెంటు. నీరు. మౌలిక సదుపాయాలు లేక మేము ఇళ్లు కట్టుకోలేదు.ఇళ్లు కట్టుకోలేదనే కారణంతో ప్రస్తుత ప్రభుత్వం మా స్థలాలు లాక్కుంది.మీరు అధికారంలోకి వచ్చాక మా స్థలాలు మాకు ఇప్పించండి.మా గ్రామం మీదుగా వెళుతున్న కాలువ ఎగువ భాగాన లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి, ఎగువ పొలాలకు నీరు అందించండి.ఎన్టీఆర్ విగ్రహం నుండి ఎస్సీ కాలనీ వరకు. బస్టాండు నుండి ఎస్సీ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలి.గ్రామంలో మురుగు నీరు సమస్య తలెత్తకుండా డ్రైనేజీ ఏర్పాటు చేయాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

అడ్డగోలు దోపిడీపై తప్ప పేదవాడి గూటిపై వైసిపి ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చా పేదలకు సెంటుపట్టా పేరుతో రూ.7వేల కోట్లు దోచుకున్నారు.పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం చేతగాక. ఇల్లు కట్టుకోలేదన్న సాకుతో స్థలాలను లాగేసుకోవడం దారుణం.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవరం బిసిలకు తిరిగి పట్టాలిచ్చి. ఇళ్లు నిర్మించి ఇస్తాం.ఎస్సీ కాలనీతోపాటు గ్రామంలో సిసి రోడ్లు. డ్రైనేజిలు. ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.రైతులకు కాల్వ ద్వారా సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.

### అనంతసాగరం ముస్లింలు...

ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం సంజీవనగర్ లో ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక దుల్హన్. రంజాన్ తోఫా వంటి పథకాలు ఎత్తేశారు.మైనారిటీలకు సబ్సిడీలోన్లు రద్దు చేశారు.మైనారిటీ విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్ లు. విదేశీవిద్య రద్దుచేశారు.ఖాళీగా ఉన్న ఉర్దూ టీచర్ పోస్టు భర్తీ నిలిపేశారు.మౌజన్. ఇమామ్ లకు అందించే సంక్షేమ పథకాలు రద్దు చేశారు.మీరు అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన పథకాలను పునరుద్ధరించాలి.హజ్ యాత్రకు వెళ్లే హజ్ హౌస్ ను ప్రతి జిల్లాలో నిర్మించాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

ముఖ్యమంత్రి జగన్ కు వేలకోట్ల రూపాయల మైనారిటీల ఆస్తులపై తప్ప వారి సంక్షేమంపై శ్రద్ధ లేదువైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీలకు చెందాల్సిన రూ.5.400 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించింది.మైనారిటీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తాం.గత ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు అమలుచేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.మైనారిటీల ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం.పూర్తి ప్రభుత్వ ఖర్చుతో పేద ముస్లింలను హజ్ యాత్రకు పంపిస్తాం.

### యువనేతను కలిసిన విద్యుత్ మీటర్ రీడర్లు

ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం శివార్లలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ సంఘు ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎపి విద్యుత్ సంస్థ పరిధిలో 4,500 మంది మీటర్ రీడర్లం గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్నాం. నెలంతా కష్టపడినా మాకు రూ.10వేలు మించి రావడం లేదు. జగన్ పాదయాత్ర సమయంలో పీస్ రేట్ విధానాన్ని రద్దుచేసి ఫిక్స్ డ్ వేతనం అమలుచేస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ పొమ్మనకుండా పొగబెడుతున్నారు. 14రోజుల్లో చేయాల్సిన పని 7రోజుల్లో చేయాలని టార్గెట్ పెట్టి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. సాధ్యం కాదని చెబితే పనిచేయలేకపోతే ఉద్యోగం వదిలి వెళ్లాలని. మాకు సచివాలయం జెఎల్ఎం గ్రేడ్-2 సిబ్బంది ఉన్నారని బెదిరిస్తున్నారు. దీంతో మేము తీవ్ర మానసిక క్షోభకు గురవుతూ అనారోగ్యాల పాలవుతున్నాం. పనిదినాలు తగ్గించడంతో వేతనం తగ్గిపోయి కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రభుత్వంపై చట్టసభల్లో వత్తిడి తెచ్చి మాకు న్యాయం జరిగేలా చూడండి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

ఇచ్చిన మాట తప్పడం. మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. సిపిఎస్ రద్దు పేరుతో రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగులను కూడా ఇదేవిధంగా వంచించి మోసం చేశాడు. సమస్యలపై ప్రశ్నించిన ఉద్యోగులు. టీచర్లను తప్పుడు కేసులతో బనాయించి వేధించడం దుర్మార్గం. న్యాయమైన డిమాండ్లతో మీటర్ రీడర్లు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తాం. మీటరు రీడర్ల సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా కృషిచేస్తాం. జగన్ ప్రభుత్వం స్పందించకపోతే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీటర్ రీడర్లకు న్యాయం చేస్తాం.

# వ్యవస్థలపై సునీత చేస్తున్న ధర్మపోరాటం

ఆమె చేస్తోంది ఒంటరి పోరాటం. అది వ్యక్తులపై మాత్రమే కాదు.. వ్యవస్థలపై చేస్తున్న ధర్మపోరాటం. వివేకానందరెడ్డిని హత్యచేసిన దోషులను బోనులో నిలబెట్టేందుకు కూతురు సునీత చేస్తున్న న్యాయపోరాటం. చదివింది వైద్యశాస్త్రం. చేస్తోంది వైద్యవృత్తి. కానీ ఆమె సుప్రీంకోర్టులో లాయరుగా మారి తన తండ్రి హత్య కేసును తానే వాదించుకుంది. ఇదో అరుదైన సంఘటన. పగ, ప్రతీకారం, అహంకారాలకు ప్రతిరూపమైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఎదుర్కోవడం అంత చిన్నవిషయమేమీ కాదు. సునీత లేకపోతే గొడ్డలిపోటు కాస్తా గుండెపోటుగా మారేది. లేదా అది నారాసుర రక్తచరిత్రగా ప్రజల్లో ప్రచారం చేసి ఉండేవారు. ఈ వాస్తవాలు ప్రపంచానికి తెలియడానికి, ఇన్ని నిజాలువెలుగులోకి రావడం వెనుక సునీత పట్టుదల కారణమైంది. ఈ బాధ్యతను భుజాన ఎత్తుకోవాల్సిన సీబీఐ తన బాధ్యతలను విస్మరించింది. సీబీఐ బాధ్యత, లాయర్ బాధ్యత, కూతురు బాధ్యత సునీతే తీసుకుంది. వైఎస్ వివేకా కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీతా నర్రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ సందర్భంగా సునీత స్వయంగా వాదనలు వినిపిస్తూ పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సీబీఐ సేకరించిన సాక్ష్యాలు, అనేక అంశాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఇదే కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. సీబీఐ దర్యాప్తునకు అవినాష్‌రెడ్డి ఏమాత్రం సహకరించడం లేదని తెలిపారు. ఏప్రిల్ 24 తర్వాత 3 సార్లు నోటీసులిచ్చినా విచారణకు ఆయన హాజరుకాలేదు. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు తల్లి అనారోగ్యాన్ని సాకుగా చూపారు. అరెస్ట్ చేసేందుకు సీబీఐ అధికారులు వెళ్లినా ఎంపీ మద్దతుదారులు వారిని అడ్డుకున్నారు. సాక్షులను ఎంపీ అదే పనిగా బెదిరిస్తూ ఇతర నిందితులతో కలిసి వారిని ప్రభావితం చేస్తున్నారు. అవినాష్‌కు ఏపీ ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తోంది. ఆయనకు అధికార పార్టీలోని కీలక వ్యక్తుల మద్దతు ఉందని పరోక్షంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాత్రను తెలిపారు. సీబీఐ అధికారులపై అవినాష్ తప్పుడు ఫిర్యాదులు చేశారు. వారిపై ప్రైవేట్ కేసులు నమోదు చేయించారు. వివేకా హత్య గురించి సీఎం జగన్‌కు ముందే తెలుసని సునీత ధైర్యంగా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో అనేక అంశాలను పరిగణలోకి తీసుకోలేదు. సీబీఐ సేకరించిన సాక్ష్యాలను పరిగణలోకి తీసుకోలేదు. అత్యున్నత న్యాయస్థానం చెప్పిన అంశాలకు విరుద్ధంగా అవినాష్ రెడ్డికి హత్య కేసులో ముందస్తు బెయిల్ మంజూరు అయింది. స్థానిక పోలీసుల సమక్షంలోనే అవినాష్ రెడ్డి ఘటనా స్థలంలోని ఆధారాలు చెరిపేశారు. ఆధారాలు చెరిపేయటమే కాకుండా గుండెపోటుతో చనిపోయినట్లుగా కథను అల్లి ప్రచారం చేశారు. దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులకు వ్యతిరేకంగా తప్పుడు ఫిర్యాదులు చేయడమే కాకుండా కేసులు నమోదు చేయించారు. పాలకపక్షంలోని కీలక వ్యక్తుల సహాయంతో సాక్ష్యులను ప్రాభావితం చేయడంతో పాటు బెదిరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అభియోగాలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి క్లీన్ చిట్ ఇచ్చారు. వివేకానంద రెడ్డి హత్య బయట ప్రపంచానికి తెలియడానికి ముందే జగన్మోహన్ రెడ్డికి తెలుసని సీబీఐ కూడా పేర్కొందని ఆమె తెలిపారు. ఈ నెల 30వ తేదీ నాటికి దర్యాప్తు పూర్తి చేయాలని సీబీఐని ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సీబీఐ అధికారులపైనే కేసులు పెట్టడం వంటి కారణాలతో కేసు విచారణను సుప్రీంకోర్టు ఏపీ నుంచి తెలంగాణకు బదిలీ చేసింది. మొత్తం పరిణామాల నేపథ్యంలోనే అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సునీత కోరారు. సీబీఐ కేసుల్లో విచారణ జరుగుతున్న తీరు, ఆ సంస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది. రాష్ట్ర పోలీసులు నిగ్గుతేల్చలేని కేసుల్ని, ఆయా రాష్ట్రాల్లో అత్యంత సంచలనాత్మకమైన, క్లిష్టమైన కేసులను సీబీఐ చేపడుతుంది. అత్యున్నత న్యాయపరిశోధనా సంస్థ వివేకానందరెడ్డి హత్య కేసును హైకోర్టు ఆదేశాల మేరకు చేపట్టడం జరిగింది. ఈ కేసులో సుప్రీంకోర్టు జోక్యం కూడా ఉంది. ఇంతటి సంచలనాత్మకమైన కేసులో జరుగుతున్న జాప్యం, సీబీఐ విచారణ జరుపుతున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాత్రపై, సీబీఐకి, ప్రజలకు పలు అనుమానాలు ఉన్నాయి. పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి ప్రత్యక్షపాత్ర ఉందని ఆధారాలతో సహా బయటపెట్టి అతనిని ఎనిమిదో నిందితుడిగా సీబీఐ తన ఛార్జిషీట్ లో పేర్కొంది. సుప్రీంకోర్టు విధించిన గడువు ఈ నెలాఖరుతో ముగుస్తోంది. పాత్రధారులు ఎనిమిది మంది తేలారు. అసలు తేలాల్సిన కుట్రధారులు వెలుగులోకి రాలేదు. నేరతీవ్రత కళ్లకు కనపడుతున్నప్పటికీ విచారణ ఎందుకు జాప్యం జరుగుతోందో అత్యున్నత నేరపరిశోధనా సంస్థ ప్రజలకు సమాధానం చెప్పాలి. అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టుకు తెలియజేశారు. అరెస్ట్ చేస్తున్నట్లు హడావుడి చేసి చివరకు అరెస్ట్ ను కాగితాలకే పరిమితం చేశారు. ఒక సాధారణ పార్లమెంట్ సభ్యుడి వ్యవహారంలోనే ఇన్ని దాగుడుమూతలు ఆడిన సీబీఐ.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఏ మేరకు విచారిస్తారో సందేహం కలుగుతోంది. చిన్న, చిన్న నేరస్థులను విచారించి, శిక్షించడంలో ఉన్న శ్రద్ధ బడానాయకులను విచారించడంలో ఎందుకు లేదు? సీబీఐ ఉదాసీనంగా వ్యవహరించడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి? ఎందుకీ జాప్యం? చట్టం ముందు అందరూ సమానమనే రాజ్యాంగ స్ఫూర్తి కొందరికే వర్తించకూడదు కదా? జగన్ రెడ్డి ఆర్థిక నేరాల విచారణలో కూడా ఇంతకంటే ఎక్కువ జాప్యం జరిగింది. ఇలాంటి ఆర్థిక ఉగ్రవాదులను నియంత్రించలేక పోవడంతో అనేక మంది కొత్త నేరగాళ్లు పుట్టుకొస్తున్నారు. హంతకులకు, ఆర్థిక నేరస్థులకు జగన్ రెడ్డి రోల్ మోడల్ గా నిలుస్తున్నారు. రూ.43 వేల కోట్ల భారీ అవినీతి కేసును వదిలేశారు. దశాబ్ద కాలం దాటినప్పటికీ సీబీఐ సాచివేత ధోరణి వెనుక కేంద్ర పెద్దల జోక్యం ఉందనే అనుమానం కలుగుతోంది. వ్యవస్థలో ఉన్న లొసుగులను అడ్డుపెట్టుకుంటున్నారు. ప్రతి శుక్రవారం కోర్టుకు రావాలన్న ఆదేశాలను సైతం ధిక్కరించి సాకులు చూపి తప్పించుకు తిరుగుతున్నారు. హత్య జరిగి నాలుగేళ్లు దాటింది. చివరకు అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. సాక్షాత్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విశాఖ వేదికగా జగన్ రెడ్డి పాలనపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. కానీ అందుకు తగ్గట్లు చర్యలు లేకపోగా.. వారే జగన్ రెడ్డిని రక్షిస్తున్నారనే అపోహలు ప్రజల్లో ఉన్నాయి. అసలు సీబీఐనే వివేకాహత్య కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించాలి. కానీ అలా చేయలేదు. కనీసం సునీత వేసిన పిటీషన్ లోనైనా ఇంప్లీడ్ కావాలి. అలా కూడా జరగలేదు. పలు సందర్భాల్లో సీబీఐ న్యాయవాదులు న్యాయస్థానాలకు హాజరుకాకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు? సీబీఐ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటోంది. దేశంలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన సంస్థలపై ప్రజల్లో విశ్వాసం కోల్పోకూడదు. వ్యవస్థల పట్ల నమ్మకం సన్నగిల్లితే అరాచకం రాజ్యమేలుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్నవారి చేతిలో సీబీఐ అస్త్రంగా మారకూడదు. సీబీఐ చేపట్టిన కేసులు నిజాయతీగా, నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. దోషులు ఏ స్థాయిలో ఉన్నా వారిని కఠినంగా శిక్షించడం ద్వారా వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుంది.



మన్నవ సుబ్బారావు
గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్

## నెల్లూరులో ఘనంగా మాజీ మంత్రి నారాయణ జన్మదిన వేడుకలు

- పేదలకు అన్నదానం నిర్వహించిన టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు



మాజీ మంత్రి పొంగూరు నారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద టీడీపి యువజన నాయకులు ముత్తినేని రవీంద్రనాయుడు ఆద్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపి బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేసి పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు. అంతకముందు టీడిపి కార్యకర్తల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. మరోవైపు ధర్మవరం గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోట, నరేష్, వేణుగోపాల్, నగూర్ నాయకుడు, నవీన్ కల్వకుంట బాస్కర్, సిద్ధకళాచారి, కోటపాటి రాజ, పఠాన్ భాష, మున్నార్ బాయి, పెళ్లూరు రమేష్ , మన్నారు స్వామి, సుదా టీడీపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పత్తి చేలో దిగి రైతు కష్టాలు తెలుసుకున్న లోకేష్

ఆత్మకూరు నియోజకవర్గం గుడిగుంట క్రాస్ వద్ద పత్తిచేలో దిగిన లోకేష్, రైతు కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భ పత్తిరైతు కరణం రవి తమ ఇబ్బందులను తెలియజేస్తూ... రెండున్నర ఎకరాల్లో పత్తి సాగుచేశాను. ఎకరాకు 50వేలు ఖర్చయింది.విత్తనాల్లో నాణ్యత లేకపోవడం వల్ల ఎత్తు పెరిగింది కానీ కాపురాలేదు. గులాబీరంగు దోమవల్ల కాపు తగ్గిపోవడమేగాక గుడ్డిపత్తిగా మారి నాణ్యత తగ్గిపోయింది.20 క్వింటాళ్లు రావాల్సింది 7 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటా 5వేలు పలుకుతోంది.నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోయాను. డ్రిప్‌లు లేకపోవడంతో పత్తిసాళ్లకు నీళ్లు పెట్టడం వల్ల గడ్డి ఎక్కువ పడుతోంది.కలుపుతీత ఖర్చులు భారీగా పెరిగాయి. మాకు డ్రిప్ సౌకర్యం కల్పిస్తే ఈ సమస్య ఉండదు.సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తిచేసి, నీళ్లివ్వాలి. బోర్లతో తోడుకోవాల్సి వస్తోంది.



**నారా లోకేష్ మాట్లాడుతూ...**

వ్యవసాయమంత్రి మీ జిల్లా వాడే. ఆయన కోర్టులో పత్రాల చోరీ కేసులో సిబిఐ చుట్టూ తిరుగుతున్నాడు. మిమ్మల్ని పట్టించుకునే తీరిక ఆయనకు ఎక్కడుంది?గతంలో 90శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పించడమేగాక ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చాం.రైతులు ఎట్టి పరిస్థితుల్లో మోటార్లకు మీటర్లు అంగీకరించొద్దు. అవి మీ మెడకు ఉరితాడుగా మారతాయి.టిడిపి అధికారంలోకి వచ్చాక నకిలీ విత్తనాల విక్రేతలపై ఉక్కుపాదం మోపుతాం.డ్రిప్ ఇరిగేషన్ తో పాటు గతంలో రైతులకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటాం.





















చైతన్యరథం

# కుప్పంలో లక్ష మెజారిటీ లక్ష్యం



నాలుగేళ్ల వైసీపీ పాలనలో కుప్పాన్ని నేరస్తులకు అడ్డాగా మార్చేశారని, 2019 నుంచే విధ్వంసం మొదలైందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో పరిపాలన పడకేసిందని, పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్, ఆర్టీసీ, గ్యాస్ ధరలు భారీగా పెంచారని చంద్రబాబు ధ్వజమెత్తారు. కుప్పంలో రెండోరోజు పర్యటనలో భాగంగా బహిరంగ సభలో పాల్గొన్న ఆయన... వచ్చే ఎన్నికల్లో కుప్పంలో లక్ష మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గురువారం కుప్పం బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో 'లక్ష మెజార్టీయే లక్ష్యం' పేరుతో రూపొందించిన లోగును చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... వైసీపీ నేతలు ఇసుకను అక్రమంగా తరలిస్తూ... రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇసుక, మద్యం, గనుల దోపిడీ, భూ కబ్జాలకు పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్నారని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం గ్రానైట్‌ను కొల్లగిడితే టీడీపీ అడ్డుకుందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు. "వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ మహిళల ఫోటోలు మార్ఫింగ్ చేసి అవమానిస్తున్నా.. పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోరు? మీ కుటుంబ సభ్యుల్ని ఇలా అవమానిస్తే ఊరుకుంటారా? మహిళల్ని సోషల్ మీడియాలో వేధించేవారిని బహిరంగంగా ఉరి తీయాలి" అని అన్నారు. వైసీపీ మంత్రులు నన్ను రోజూ బూతులు తిడుతున్నా... ప్రజల కోసం భరిస్తున్నా. మాట్లాడినవారిపై, తప్పుల్ని వెలికితీసిన మీడియా వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ప్రజలు తమ సమస్యలు వెల్లడించటం నేరమా? ప్రతిపక్షనేతగా ఉన్న నాకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ఏం రక్షణ ఉంటుంది? సొంత బాబాయిని చంపి సీబీఐని మ్యానేజ్ చేస్తున్నారు.

## రాష్ట్రంలో అదుపు తప్పిన శాంతి భద్రతలు

"వైసీపీ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. విశాఖలో అధికార పార్టీ ఎంపి కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేశారంటే పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో ఎంపి కుటుంబానికి రక్షణ లేదంటే సామాన్య ప్రజలకు ఏం రక్షణ ఉంటుంది." అని చంద్రబాబు ప్రశ్నించారు. పులివెందులలో దళిత కుటుంబానికి చెందిన కృష్ణయ్య అనే వ్యక్తిని హత్య చేశారు. సిఎం నియోజకవర్గంలో నాగమ్మ అనే మహిళలపై అత్యాచారం చేసి హత్య చేశారు. దీనిపై ప్రశ్నించిన మన పార్టీ నేతలపై కేసులు పెట్టారు. ఈ సిఎంకు పరిపాలించే హక్కు ఉందా అని ప్రశ్నిస్తున్నా. ఈ రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉంది. కుప్పంపై ఎక్కువ బాధ్యత ఉంది. అందుకే కుప్పంలో లక్ష మెజారిటీ సాధిస్తాం అంటే సాధ్యమే... సాధించండి అని స్థానిక నేతలకు చెప్పాను. అని చంద్రబాబు వెల్లడించారు.

వివేకా కూతురు సునీత తండ్రి రుణం తీర్చుకునేందుకు సాగిస్తున్న పోరాట స్ఫూర్తిని అభినందిస్తున్నాను అని చంద్రబాబు పేర్కొన్నారు.

**కుప్పంలో తమాషాలు చేస్తున్న వారి సంగతి తేలుస్తాం**

కుప్పాన్ని వైసీపీ నేతలు నేరస్తుల అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా నా పర్యటనలపై సైతం దాడులు చేయించి భయపెట్టాలని ప్రయత్నం చేశారు. రౌడీలను అణగదొక్కిన పార్టీ టీడీపీ... అలాంటి మాముందు తమాషాలు చేస్తున్నవారి సంగతి తేలుస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కుప్పం నియోజకవర్గంలో గంగమ్మ గుడి చైర్మన్ గా చేసిన వ్యక్తి..... పదవి కోసం వైసీపీ నేతలకు డబ్బులు ఇచ్చి...పదవి రాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. తన దగ్గర ఎవరు డబ్బులు తీసుకున్నారో రాసి పెట్టి ప్రాణాలు తీసుకున్నా చర్యలు తీసుకోలేదన్నారు. మొన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక వ్యక్తిపై దారుణంగా దాడి చేశారు. కుప్పంలో ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి ఉందా... కుప్పం ప్రజలు దీన్ని ఒప్పుకుంటారా.... అని చంద్రబాబు ప్రశ్నించారు. "మద్యం ధరలు ఎందుకు పెరిగాయో ప్రభుత్వమే చెప్పాలి. కొత్త కొత్త బ్రాండ్లు ఎక్కడ నుంచి వచ్చాయో జగన్ చెప్పాలి. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఇక్కడే ఉంటాయి. జగనే మద్యం తయారు చేస్తాడు. ఆయనే సరఫరా చేస్తాడు. ఆయనే అమ్ముతాడు. మద్యం షాపుల్లో ఎందుకు ఆన్లైన్ పేమెంట్స్ లేవు. ప్రతి బ్రాందీ షాపుల్లో రద్దు చేసిన రెండు వేల రూపాయల నోట్లు మార్చుతున్నారు" అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఏపీనే**

ఈ దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏపీనే... ద్రవిడ యూనివర్సిటీల్లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని సిఎం...మూడు రాజధానులు కడతాను అంటున్నాడు. పోలీసులకు జీతాలు ఇవ్వలేని సిఎం...మూడు రాజధానులు కడతాడా? చివరికి కుప్పం బస్ డిపో నుంచి బస్సులు కూడా రద్దు చేశారు. నా నియోజక వర్గానికి అన్యాయం చేసిన మిమ్మల్ని వదిలిపెట్టం. అని చంద్రబాబు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. పిల్లలు బాగా చదువుకోవాలి. వారికి మంచి ఉద్యోగాలు రావాలి. .ప్రతి తల్లిదండ్రులు ఇదే భావిస్తారు. అలాంటిది ఈ రోజు చదువుకున్న పిల్లలకు నేడు ఉద్యోగాలు, ఉపాధి లేదు.

(మిగతా వివరాలు 12వ పేజీలో)

## కుప్పం ఒక ప్రయోగశాల

కుప్పం నియోజకవర్గాన్ని తెలుగుదేశం ముందు... తరువాత అని చూడాలని, నేటి తరానికి నాటి కుప్పం ఎలా ఉండేదో తెలిదన్నారు. ఇప్పుడున్న యువత చూస్తున్నది అభివృద్ధి చెందిన కుప్పమని. ఒకప్పుడు బాగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఇక్కడి నుంచి పోటీ చేశానని చంద్రబాబు తెలియజేశారు. "అప్పట్లో కుప్పంలో రోడ్లు లేవు... స్కూళ్లు లేవు. నాడు ఇంటింటికి రెండు ఆవులు ఇస్తాను అంటే నవ్వారు, కానీ తరువాత పాడి పరిశ్రమ అభివృద్ధి అయ్యింది. ఎక్కడా లేని విధంగా ఇక్కడ పాల ఉత్పత్తి పెరిగింది. ఆదాయం పెరిగింది. కుప్పం నియోజకవర్గంలో టెలిఫోన్ ఎక్స్చేంజ్ పెట్టిస్తాను అంటే నన్ను ఎగతాళి చేశారు. కానీ ఇప్పుడు చూడండి ఎంత మార్పు వచ్చిందో. అప్పట్లో కాలేజీలు లేవు...స్కూళ్లు లేవు....టీచర్లు ఇక్కడ ఉండేవాళ్లు కారు.... టీచర్లు కూడా ఇక్కడి వాళ్లు కాదు. కుప్పంలో మన హయాంలో అభివృద్ధి జరిగింది. వైసీపీ వచ్చిన తరువాత పనులు అన్నీ నిలిచిపోయాయి. మన హయాంలో 90 శాతం హంద్రీనీవా పనులు పూర్తి చేశాం, కానీ ఈ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు నాలుగేళ్లలో పూర్తి చెయ్యలేదు. కుప్పంలో నీళ్లు ఇస్తే మంచి పంటలు పండుతాయని నాడు ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకువచ్చాను. దేశంలో తొలిసారి డ్రిప్ విధానం కుప్పంలో తీసుకువచ్చాం. దీంతో నీటి లభ్యత పెరిగింది. కుప్పం ఒక ప్రయోగశాల.....ఏ కార్యక్రమం మొదలుపెట్టినా కుప్పం నుంచే మొదలు పెట్టాను. కుప్పం నుంచి గెలవడం నా పూర్వ జన్మ సుకృతం అని భావిస్తాను. సంక్షేమం, అభివృద్ధికి మారు పేరు టీడీపీ. సైకిల్ రెండు చక్రాలు సంక్షేమం, అభివృద్ధి. రూ. 250 ఉండే పెన్షన్‌ను రూ.2000 చేశాం. రూ.50 వేల వరకు ఉన్న రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేశాం. 5 ఏళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశాం. అని చంద్రబాబు వెల్లడించారు.





చైతన్యరథం

# కుప్పంలో లక్ష మెజారిటీ లక్ష్యం



ఈ సైకో సీఎం ఏం చెప్పాడు... జాబ్ క్యాలెండర్ అన్నాడు. ఇచ్చాడా... ఉద్యోగాలు వచ్చాయా? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీశారు. అభివృద్ధి జరిగితే ఉద్యోగాలు వస్తాయి. కాలేజీలు, ఫ్యాక్టరీలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. అందరినీ తరిమేస్తే ఉద్యోగాలు ఎక్కడినుంచి వస్తాయి. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. నష్టపోయిన యువతను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. వారికి నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తాను. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నేను ఏదైనా మాట్లాడితే...ఇది సాధ్యమా అని అనుమానిస్తారు. కానీ 10 ఏళ్లలో అవన్నీ నిజమని తేలుతుంది. అప్పుడు ఆయన చెప్పింది నిజమే కదా అంటారు. పేదల జీవితాలను మార్చేందుకు పూర్ రిచ్ అనే కార్యక్రమం తీసుకున్నా. దీని ద్వారా పేదల జీవితాల్లో మార్పులు వస్తాయని అధినేత చంద్రబాబు పేర్కొన్నారు.

## పేదలను సంపన్నలను చేయడమే టీడీపీ లక్ష్యం

సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తే.... అది ఇప్పుడు దేశంలోనే నెంబర్ 1 సిటీ అయ్యింది. అదీ సంపద సృష్టి అంటే అని చంద్రబాబు తెలిపారు. మనం ఓడిన ప్రతిసారీ కుప్పంలో అభివృద్ధి ఆగిపోయింది. మహిళల జీవితాల్లో పెను మార్పులు తేవడానికి మహాశక్తి కార్యక్రమం ప్రకటించాను. గ్యాస్ ధరలు పెరిగిన ఇల్లాలికి భారంగా మారాయి. అందుకే ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాను అని ప్రకటించాను. ఈ విషయాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలి. ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఇస్తా అని ప్రకటించాను. 18 నిండిన మహిళలకు ఆడబిడ్డ పథకం కింద ఒక్కొక్కరికి నెలకు రూ. 1500 ఇస్తా. తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాది రూ.15 వేలు ఇస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇద్దాం. ఈ పథకాలు చూసి వైసీపీ నేతల కాళ్ల కింద భూమి కంపిస్తోంది. వాళ్ల కాళ్ల కిందకు నీళ్లు వచ్చాయి. దేశానికి అన్నం పెట్టేది రైతులే. కరోనా సమయంలో సెలవు తీసుకోకుండా పంటలు పండించిన వాళ్లు రైతులు. అలాంటి రైతులు రాష్ట్రంలో అప్పుల పాలు అయ్యి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో ఒక్కో రైతుపై రెండున్నర లక్షల తలసరి అప్పు ఉంది. రైతు ఆత్మహత్యల్లో దేశంలో రాష్ట్రం మూడో స్థానంలో ఉంది. జగన్ ప్రతి రైతుకు రూ. 12500 ఇస్తాను అని చెప్పి రూ. 7500 మాత్రమే ఇచ్చి జగన్ మోసం చేశాడు. అందుకే రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అన్నదాత పథకం కింద ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## కుప్పంలో లక్ష మెజార్టీ తీసుకురావాలి

"జన్మభూమి స్ఫూర్తితో ఎన్.ఆర్.ఐలంతా సొంత గ్రామాలకు వచ్చి, పేదల్ని అభివృద్ధి చేయాలని, నా చిన్నపుడు పాఠశాలకు 6 కి.మీ దూరం నడిచి వెళ్లి కష్టపడి చదివా. అందుకే నేడు ఈ స్థాయిలో ఉన్నా... ఉమ్మడి రాష్ట్రానికి ఎవరు చేయనంత ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేశా" అని చంద్రబాబు తెలిపారు. పట్టుదలతో ముందుకు వచ్చా. సంపద సృష్టించి బటన్‌లు నొక్కాలి తప్ప ఉత్తుత్తి బటన్‌లు నొక్కడం కాదు. సంపద సృష్టించి పేదలకు పంచుతాం, పేదల్ని పైకి తేవడమే నా లక్ష్యం. వర్క్ ఫ్రం హోమ్ అండ్ ఆఫీస్ అనే హైబ్రిడ్ మోడల్ కుప్పం నుంచే ప్రారంభిస్తా. ప్రపంచంలోని అన్ని కంపెనీలతో అనుసంధానం చేసి ఇంటినుంచే పని చేసేలా ఉపాధి కల్పిస్తాం. మండల కేంద్రాల్లో వర్క్ స్టేషన్లు పెట్టి ఉపాధి కల్పిస్తాం, లేదా ఏదైనా నగరాల్లోనైనా ఉపాధి కల్పిస్తాం. బడుగు బలహీన వర్గాలే టీడీపీకి అండ. వారిని అన్ని విధాల ఆదుకునే బాధ్యత నాది. వెనుకబడిన వర్గాల జోలికెవరైనా వస్తే వారి తాట తీస్తాం. ఏదో మొన్న కుప్పం మునిసిపాలిటీ ఎన్నికలల్లో దౌర్జన్యం చేసి గెలిచి గొప్పలు పోతున్నారు. కుప్పం గెలుస్తామని పిల్ల కుంకలు అంటున్నారు. మీ వల్ల అవుతుందా? మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 పథకాలు సూపర్ సిక్స్ , ఈ పథకాలు ప్రతి ఇంటికి వివరించాలి. రాష్ట్రంలో 175 కి 175 సీట్లు మనమే గెలవాలి, సైకోలను ఇంటికి పంపాలి. కుప్పంలో లక్ష మెజార్టీ తీసుకురండి, మీ రుణం తీర్చుకుంటా. గత 35 ఏళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి వచ్చే 5 ఏళ్లలో చేస్తాను. అని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## ఎన్టీఆర్ జిల్లాలో తారకరాముని విగ్రహాలను ఆవిష్కరించిన అచ్చెన్న



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కొడవటికల్లులో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ఆవిష్కరించారు. పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఆయన... ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అంతక ముందు నందిగామ నియోజకవర్గం చందర్లపాడు పార్టీ కార్యాలయం వద్ద తంగిరాళ్ల ప్రభాకరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులంటే జగన్‌కు ఎందుకంత చులకన?



సొంత నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపాడలేని వ్యక్తి... రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తారు? మండిపడ్డ టీడీపీ నేత బీటెక్ రవి

సీఎం జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనే దళితులకు రక్షణ లేకుండా పోయిందని టీడీపీ నేత బీటెక్ రవి ధ్వజమెత్తారు. దళితుడు జంధ్యాల కృష్ణయ్య హత్య అతి దుర్మార్గమని.. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ హత్య జరిగిందని ఆరోపించారు. సొంత నియోజకవర్గంలోనే దళితులపై దౌర్జన్యాలు జరుగుతుంటే సీఎం చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. దళితులంటే జగన్‌కు ఎదుకంత చులకన? అని నిలదీశారు. సొంత నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపాడలేని వ్యక్తి.. రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తారని దుయ్యబట్టారు. మృతుడు కృష్ణయ్య కుటుంబానికి ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని బీటెక్ రవి డిమాండ్ చేశారు.

# బందర్ గజదొంగ

- బందరులో బడా దోపిడీ
- కన్నుపడితే కబ్జా
- శ్మశానాలనూ వదలని నీచం
- మాఫియా లీడర్లు సైతం ముక్కున వేలేసుకోవాల్సిందే
- రూ. 5 వేల కోట్ల అవినీతి సామ్రాజ్యం
- లూటీ కింగ్ పేర్ని నాని



పేర్ని నాని... ముఖ్యమంత్రి జగన్‌పై ఈగను కూడా వాలనివ్వడు. ముఖ్యమంత్రిని ఎవరు విమర్శించినా టీవీ మీడియా సాక్షిగా ఎదురుదాడి చేయటంలో ముందుంటారు. ఇదంతా బయటకు కనపడే రూపం మాత్రమే. ఈ ముసుగులో తెర వెనుక ఆయన కనుసన్నల్లో బందరులో బడా దోపిడీ జరుగుతోంది. సువిశాలమైన సాగరతీరంతో ప్రశాంతమైన పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతున్న మచిలీపట్నాన్ని అక్రమాల అడ్డాగా మార్చారు. తాడేపల్లి ముఖ్యనేత సహకారం.. తనయుడు కిట్టూ ప్రత్యక్ష ప్రమేయంతో ఖాళీ భూములున్న చోటల్లా పాగా వేశారు. రికార్డులు తారుమారు చేయడం.. సాధ్యం కాకపోతే బలవంతంగా లాక్కోవడం.. ఇదీ వారి దందా. ఒక ఖాతా నుంచి మరో ఖాతాకు డబ్బు బదిలీ అయినంత సులువుగా భూ రికార్డులు మారిపోతాయి. ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేసేస్తూ.. వేల ఎకరాలను స్వాహా చేశారు. ఓటేసిన వారికి వెన్నుపోటు పొడిచి వారి ఆస్తులను లాక్కొన్నారు. అందినకాడకు దోచుకున్నారు. పేర్నినాని కన్ను పడిందంటే చాలు ఆ భూమిని ఎలాగైనా సొంతం చేసుకుంటారు. ప్రభుత్వ భూమి ? పట్టా భూమి? చివరికి అది చెరువైనా సరే దానిని ఎలా కబ్జా చేయాలో, వాటికి సంబంధించిన పత్రాలు ఎలా తయారుచేయాలో తెలిసిన దిట్ట. భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, దందాలు, మట్టి,ఇసుక తవ్వకాలు, నాటుసారా అమ్మకాలు.. ఇదీ, అదీ అని లేకుండా వనరుల దోపిడీయే లక్ష్యం. విశ్వాశనీయ సమాచారం మేరకు.. మచిలీపట్నం నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులతో ప్రత్యేకంగా దండుపాళ్యం ముఠా తరహాలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకుని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని వెంకటేశ్వరరావు (నాని) అక్రమ మార్గంలో కోట్లు కొల్లగొడుతున్నారు. సాధారణంగా నాయకుల అక్రమ సంపాదన ఒకటో, రెండో రంగాలకు పరిమితమవుతుంది. అయితే పేర్ని నాని కంటికి కనపడిన ప్రతిదాన్నీ దోచుకోవటమే లక్షంగా పెట్టుకుని నేడు రూ.5 వేల కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టారు. రెండు దశాబ్దాల క్రితం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ, పెట్రోల్‌కు సైతం డబ్బులు వెతుకున్న నాని నేడు ఇన్ని వేల కోట్ల రూపాయలు వెనకేసిన వైనం చూస్తే పెద్ద పెద్ద మాఫియా లీడర్లు సైతం ముక్కున వేలేసుకోవాల్సిందే. వైసీపీ ఎమ్మెల్యేలలో అత్యంత ధనిక ఎమ్మెల్యేల్లో పేర్ని వెంకటేశ్వరరావు అలియాస్ పేర్ని నాని ముందు వరసలో ఉంటారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అతి తక్కువ సమయంలోనే ఇన్ని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టారు. ఒకప్పుడు సాధారణ జీవితాన్ని కొనసాగించిన పేర్ని నాని ఇప్పుడు వేల కోట్ల అవినీతి సామ్రాజ్యానికి అధిపతి అయ్యాడు. హైదరాబాద్‌లో 10 కార్లు, మచిలీపట్నం నియోజకవర్గంలో కుమారుడు కిట్టు కోసం 8 వాహనాలతో కాన్వాయ్, తన కోసం 6 వాహనాలు, కుటుంబ అవసరాల కోసం 5 కార్లు ఉన్నాయంటే ఆయన అక్రమ సంపాదన ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.

## ఇసుక, బుసక అక్రమ తవ్వకాలు :

మచిలీపట్నం నియోజకవర్గంలో పేర్ని నానీ కనుసన్నల్లో ఇసుక, బుసక అక్రమ తవ్వకాలకు అంతు లేకుండా పోయింది. నియోజకవర్గంలో 36కు పైగా పంచాయతీల్లో ఇసుక లభ్యమవుతుంటుంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 18 లక్షల టన్నులకు పైగా ఇసుకను అక్రమంగా విక్రయించి నానీ కోట్ల రూపాయలు గడించారు. ట్రాక్టర్ ఇసుకకు రూ.1500, లారీకి రూ.10 వేలు చొప్పున కప్పం కట్టకపోతే వాహనాలు బయటికి రావు. ఇసుక లెక్కలు చూసుకునేందుకు ప్రత్యేకంగా మచిలీపట్నంలో ఒక ఆఫీసు పెట్టి ముగ్గురు ఉద్యోగులను నియమించుకున్నారు. ప్రభుత్వం పేరుకే స్టాక్ యార్డులు ఏర్పాటు చేసినా వాటిని నిర్వహించేది, నడిపించేది మొత్తం పేర్ని నాని అనుచరులే. ఈ ఇసుక లావాదేవీలను చూపించేందుకు మధ్యప్రదేశ్, కర్నాటకలో ఒక బినామీ కంపెనీ కూడా నడుపుతున్నారు. పోట్లపాలెంలో అక్రమంగా బుసక తవ్వకాలను నిర్వహించి ఆ సొమ్ముతో హైదరాబాద్‌లో విల్లాలు కొన్నారు. కాలేఖాన్‌పేటలో 18 లక్షల టన్నుల ఇసుక రవాణా చేశారు.

## చీకటి వ్యాపారాలకు అండ..

చీకోటి ప్రవీణ్‌తో కలిసి కూడా క్యాసినో వ్యాపారాన్ని నిర్వహించారు. అతడికి అవసరమైన పెట్టుబడిని కూడా పేర్ని నానియే సమకూర్చారు. పేకాట, మట్కాకు మచిలీపట్నం నియోజకవర్గం కేంద్రంగా మారింది. మట్కా డాన్‌లకు పూర్తిగా లూటీ కింగ్ పేర్ని అండదండలు ఉన్నాయి.

(మిగతా వివరాలు 14వ పేజీలో)

## భూమి కనపడితే కబ్జా

మూడో కంటికి తెలియకుండా భూకబ్జాలు,సెటిల్ మెంట్లు,దందాలు నిర్వహించడంలో పేర్ని నానిది అందె వేసిన చేయి. బందరు,పెడన ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి అధికారులను బెదిరించి అనుమతులు ఇచ్చి, మరీ ప్లాట్లు విక్రయించారు.బందరు రెవెన్యూ అధికారులు సైతం ఇష్టారీతిన వ్యవహరిస్తూ ప్రభుత్వ, అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చేశారు. బందరు మండలం చినకరగ్రహారం పల్లెపాలెంలో పోర్టుకు కేటాయించిన సీఆర్‌జెడ్ భూముల్లో వేల లారీల మట్టిని తరలించి ఆ గ్రామం ఉనికికే ప్రమాదం వాటిల్లేలా భూ మాఫియా కొనసాగించారు. ఇందుకు స్థానిక తహసిల్దార్ సునీల్ బాబు సైతం పేర్ని నానికి సహకరించి అన్నీ తానై నడిపించాడు. కరగ్రహారంలోని సర్వే నెం.7లో 10 ఎకరాల భూమిని, సర్వే నెం.12లో 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఫోర్జరీ రికార్డులతో చేజిక్కించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రూ.30 కోట్లు దోచుకున్నారు. పెద కరగ్రహారం రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెం.248 లోని 976 ఎకరాల అసైన్డ్ భూములు కూడా దళితులకు ఇస్తానంటూ చెప్పి రెవెన్యూ శాఖకు కూడా కనీస సమాచారం ఇవ్వకుండా సచివాలయ వాలంటీర్ల ద్వారా జాబితాను రూపొందించి అక్కడ నుండి ఆ భూమిని సొంత మనుషుల పేర్ల మీదకు రాయించుకునేలా ప్రణాళిక వేశారు. అదే విధంగా చినకరగ్రహారం సర్వే నెం.250/140/47లో 125 ఎకరాల ఇసుక మేటలను దిగమింగారు. మచిలీపట్నం విశ్వబ్రాహ్మణ కాలనీ వినాయక నగర్‌లో యాదవులకు చెందిన 8 ఎకరాల భూమిని విక్రయించడం ద్వారా రూ.139 కోట్లు వెనకేశారు. పక్క నియోజకవర్గంలో పెడన, బంటుమిల్లిలో 300 ఎకరాల భూమిని పేర్ని నాని మామ పేరు మీద తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి గ్రామస్తులను బెదిరించి రోడ్డు వేయించుకున్నారు. ఇందులో రూ.400 కోట్లు వెనకేసుకున్నారు. ఎ

## బినామీ ఆస్తులు

పెట్రోల్‌కు డబ్బులు అడుక్కుంటూ 2 దశాబ్దాల క్రితం వరకు ద్విచక్ర వాహనంపై తిరిగిన పేర్ని నాని రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కర్నాటక, తమిళనాడుల్లో కూడా బినామీల పేరు మీద ఆస్తులు, వ్యాపారాలు నడిపే స్థాయికి ఎదిగారు. ఆంధ్రా ఆసుపత్రిలో కూడా బినామీ పేర్లతో షేర్లు ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 111 జీవో కింద భారీ నిర్మాణాలపై నిషేధం ఉన్న సమయంలో 196 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమి విలువ ప్రస్తుతం రూ.వెయ్యి కోట్ల వరకు ఉంటుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన సుబ్బరామిరెడ్డి పవర్ ప్లాంట్ పెట్టే సమయంలో స్థానిక రైతులను, అధికారులను బెదిరించి భూసేకరణ చేస్తానని చెప్పి ఆయన వద్ద నుంచి పేర్ని నాని కోట్ల రూపాయలు వసూలు చేసి శ్రీకాకుళం జిల్లా పాలతిప్పం వద్ద 600 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. తమిళనాడు సరిహద్దుల్లో చిత్తూరు, పలమనేరు హైవే మీద 120 ఎకరాల భూమిని బినామీ పేర్ల మీద ఉంది. ఈ భూ వ్యవహారాలన్నింటినీ నానీ నమ్మకస్తుడైన సొంటి ఫరీద్ అనే వ్యక్తి చూస్తుంటారు. ఇతను వైసీపీ పెదకరగ్రహారం గ్రామ సర్పంచి భర్త. ఈ భూమి విలువ రూ.200 కోట్ల వరకు ఉంటుంది. విజయవాడ, మచిలీపట్నం, హైదరాబాద్, బెంగుళూరుల్లో కోట్ల రూపాయల విలువైన డూప్లెక్స్ హౌసలను కొనుగోలు చేశారు. బంటుమిల్లిలో సర్వే నెం.91లో రూ.15 కోట్లు, భాస్కరపురంలో రూ.25 కోట్లు విలువ చేసే భవనాలు ఉన్నాయి. పేర్ని నాని కుమారుడు కిట్టు హైదరాబాద్‌లోని ప్రైమ్ ఏరియాలో తన స్నేహితులతో కలిసి రూ.30 కోట్ల పెట్టుబడితో కంపెనీని ప్రారంభించినట్లు సమాచారం.

చైతన్యరథం



# బందర్ గజదొంగ

## అవినీతి అనకొండ పేర్ని / మచిలీపట్నం బకాసురుడు

### మంత్రి పదవిని అడ్డుపెట్టుకొని వాహనాల కుంభకోణం

పౌరసరఫరాల శాఖలో వాహనాల కొనుగోలులోనూ నాని చక్రం తిప్పారు. ఇంటింటికీ రేషన్ బియ్యం సరఫరా కోసం 9 వేలకు పైగా వాహనాల కొనుగోళ్లలో కోట్ల రూపాయలు చేతులు మారాయి. అప్పుడు మంత్రిగా ఉన్న పేర్ని నాని వాటా కింద రూ.100 కోట్లు వచ్చాయి. ఈ దందా అంతా తాడేపల్లి ప్యాలెస్‌కు తెలియకుండా జరగటంతో, అందుకు పర్యవసానంగా వసూల్ రాజాను పంపించి సెటిల్ చేసుకున్నట్టు సమాచారం. ఈ సొమ్ముతోనే గ్రానైట్ పరిశ్రమలో పెట్టుబడి పెట్టారు.

### సబ్ స్టేషన్‌లో ఉద్యోగాలు అమ్మకం

భూములు, మట్టి తవ్వకాలతో వచ్చినది చాలదన్నట్టు నిరుద్యోగులనూ వదల్లేదు. సబ్ స్టేషన్లలో ఉద్యోగాలంటూ మంత్రిగా ఉన్నప్పుడు కృష్ణా జిల్లాలోనే కాకుండా రాష్ట్రం మొత్తంలో సిఫారసులు లేఖలు ఇచ్చి ఒక్కో ఉద్యోగానికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేశారు. ఈ మొత్తం వసూలు బాధ్యతలు సాక్షి ఫణికుమార్ అప్పగించారు.

### శ్మశానాలనూ మింగేశారు

నానీ భూ దాహం ముందు ప్రభుత్వ వివాదాస్పద భూములే కాదు, శ్మశానాలూ నిలువలేదు. 1977లో వచ్చిన దివి తుఫానులో మరణించిన వారి కోసం ఏర్పాటు చేసిన శ్మశానాన్ని, దాని పక్కన ఉన్న స్థలాలను కూడా మాయం చేసి జగనన్న కాలనీల కింద ఇళ్ల స్థలాలు కేటాయించారు. శ్మశానాలు, చెరువులనే కాదు.. చివరకు కలియుగ దైవంగా కొలిచే దేవుడి భూములను కూడా మాయం చేశారు. కరగ్రహారంలో 18 ఎకరాలు మాయం చేశారు.

### అక్రమంగా బంగారం

బందరులో నానీ బంగారు దుకాణాలు కూడా నడుపుతున్నాడు. ఈ దుకాణాలకు గల్ఫ్ దేశాల నుంచి అక్రమంగా బంగారం తరలిస్తారని సమాచారం.

దీంతో వీరిని అరెస్టు చేసే ధైర్యం అధికారులు చేయడం లేదు. మరోవైపు ఈ మట్కా నిర్వాహకులకు ప్రతీ నెలా మామూళ్ల రూపంలో పేర్నికి ముడుపులు అందిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. పేకాట వ్యవహారం కూడా జోరుగా సాగుతోంది. పేకాట నిర్వాహకుల నుంచి కూడా భారీగా నెలవారీ మాముళ్లు వసూలు చేస్తున్నారు.

### వడ్డీ వ్యాపారం కూడా..

చిన్న రైతులకు, మత్స్యకారులకు, వ్యాపారస్తులకు వడ్డీలకు డబ్బులు ఇస్తుంటారు. వడ్డీ కూడా భారీగానే ఉంటుంది. ఒక్కరోజు తేడా వచ్చినా బలవంతంగా పొలాలు, వ్యాపారాలు, కంపెనీలు రాయించుకుంటున్నారు. ఈ విధంగా నానీ దాష్టీకాలకు బలైనవారు ఎందరో.

### సబ్సిడీ డీజిల్ కూడా తాగేశారు

చివరికి బడుగుజీవులైన మత్స్యకారులను కూడా వదల్లేదు. మత్స్యకారులకు వేట సమయంలో సబ్సిడీపై ఇచ్చే డీజిల్‌ను కూడా తాగేశారు. సబ్సిడీ డీజిల్‌ను పక్కదారి పట్టించి కోట్ల రూపాయలు వెనకేసుకున్నారు. నాలుగేళ్లలో సుమారు లక్ష లీటర్ల ఆయిల్ మాయం చేశారు. మత్స్యకారుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో స్థానికంగా నామమాత్రపు విచారణ జరిపి కేసు మూసేయించారు.

### పోర్టు భూములతో కోట్లు..

బందరు పోర్టు నిర్మాణం నానీ అక్రమార్జనకు బాగా కలిసి వచ్చింది. పోర్టు సమీపంలో భూములను తక్కువ ధరకు కొనుగోలు చేయడంతోపాటు వివాదాస్పదం, విలువైన భూములన్నింటినీ అక్రమ మార్గాల్లో స్వాధీనం చేసుకున్నారు. ఈ పోర్టు సమీపంలోనే 630 ఎకరాలకు పైగా భూమి ఉన్నట్లు సమాచారం.

### మడ అడవుల్లో సారా తయారీ

ప్రజల ప్రాణాలను హరించే నాటు సారా తయారీ కేంద్రాలు మచిలీపట్నం. సమీప ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉన్న విషయం మీడియాలో బయటపడినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పేర్ని నాని అడుగడుగునా అడ్డుపడుతుంటారు. మడ అడవుల్లో నాటుసారా తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి విక్రయిస్తుంటారు. వీరి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసే బాధ్యతను లంకా వెంకటేశ్వరరావు అనే మరో సన్నిహితుడికి అప్పగించారు. ఇక్కడి నుంచి రోజువారీగా భారీ మొత్తంలోనే వసూలవుతుందని సమాచారం.

(మిగతా వివరాలు రేపటి సంచికలో)

| వివరాలు | ఎకరాలు | విలువ (రూ.కోట్లలో) |
|---|---|---|
| గుడివాడ ఎయిర్‌పోర్టు వద్ద | 100 | 300 |
| శ్రీకాకుళం | 650 | 80 |
| పలమనేరు హైవే వద్ద | 120 | 280 |
| 111 జీవో కింద భూములు | 110 | 550 |
| రుద్రవరం పంచాయతీలో | 20 | 30 |
| అద్దంకిలో మైన్లు | 200 | 600 |
| విశాఖపట్టణంలో వెంచర్లు | 400 | 1000 |
| చేపల చెరువు (చల్లపల్లి మం. 30 ఎకరాలు, కొల్లేరులో 360 ఎకరాలు, కైకలూరులో 40 ఎకరాలు) | 430 | 650 |
| విల్లాలు (విజయవాడలో 2, మచిలీపట్నంలో 1, చెన్నైలో 2, బెంగుళూరులో 5, హైదరాబాద్‌లో 4) | | 80 |
| భూఆక్రమణలు (మచిలీపట్నంలో 570 ఎ., పెడనలో 80ఎ., పల్లె తుమ్మలపాలెం 40 ఎ.) | 690 | 800 |
| బందరు పోర్టు | 630 | 370 |
| మొత్తం | 3,370 | రూ.4,740 |

చైతన్యరథం

# జగన్ పాలనలో హింస, విధ్వంసమే
# నాలుగేళ్లలో అభివృద్ధి శూన్యం



- అన్ని రంగాల్లో రాష్ట్రం అధమ స్థాయికి దిగజారింది
- 2024లో అధికారంలోకి వచ్చేది పేదల ప్రభుత్వమే
- టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

నాలుగేళ్ల జగన్ పాలనలో హింస, విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యమని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాలుగేళ్లలో రాష్ట్రాన్ని 40 ఏళ్లు వెనక్కి నెట్టారు.. లక్ష కోట్ల అప్పుల్లో ముంచారు.. వైసీపీ వైఫల్యాల పై సమాధానం చెప్పటం చేతకాక చంద్రబాబు, పవన్, బీజేపీ పై విమర్శలు చేస్తూ వైసీపీ నేతలు ప్రజల దృష్టి మరల్చుతున్నారని విమర్శించారు. అన్ని రంగాల్లో ఏపీ అధవమ స్థాయికి పడిపోయిందన్నారు. గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో ఏపీ 12 స్థానానికి పడిపోయింది. 729 జిల్లాలకు ర్యాంకులు ప్రకటిస్తే టీడీపీ హయాంలో...విశాఖ, తిరుపతి, విజయవాడ 5,6,7 స్థానాల్లో ఉంటే నేడు తిరుపతి అట్టడుగుకు వెళ్లిపోయింది. మైనింగ్‌లో దోచుకోవటం తప్ప మంత్రి పెద్దిరెడ్డికి జిల్లా అభివృద్ధి పట్టదా అన్నారు. నాడు నేడు అంటూ గొప్పలు చెప్పుకోవటం తప్ప విద్యారంగాభివృద్ధికి మీరు చేసిందేంటి, బడిమానేసిన విద్యార్థులు జాతీయ స్థాయిలో 12 శాతం ఉంటే ఏపీలో 17 శాతం ఉన్నారన్నారు. నాడు, నేడు పేరుతో కమీషన్లు దండుకోవటం తప్ప విద్యారంగాభివృద్ధికి జగన్ చేసిందేమిటో సమాధానం చెప్పే ధైర్యం వైసీపీ మంత్రులకు ఉందా అని ప్రశ్నించారు. వేసవికి గ్రామాల్లో త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు పొలాల నుంచి తెచ్చుకుంటున్నారు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రజలు పడుతున్న భాధలు మీకు కనిపించవా అన్నారు. టూరిజం మంత్రి డ్యాన్సులేసి కాళ్లు విరగ్గొట్టుకోవటం తప్ప ఆ శాఖ అభివృద్ధి కోసం ఆమె చేసిందేమిటన్నారు. టీడీపీ హయాంలో టూరిజంలో మొదటి స్థానంలో ఉన్న ఏపీ నేడు 18 వ స్థానానికి పడిపోయింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఏపీ 13 వ స్థానానికి దిగజారింది. పేదలు ఏపీలో ఎక్కువగా ఉన్నారని నీతి ఆయోగ్ సైతం చెప్పింది. 26 శాతం మందికి పౌష్టికాహారం అందట్లేదు. మీరు ఆర్భాటంగా ప్రకటించిన గోరు ముద్ద పథకం ఏమైంది? సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలు రద్దు చేసి పేదల పొట్టకొట్టారు. సెంటు పట్టాపేరుతో ప్రతి నియోజకవర్గంలో రూ. 100 నుంచి రూ 200 కోట్లు దోపిడి చేశారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయి ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది, పొదుపు శక్తి పూర్తిగా క్షీణించింది. సంపద చక్రాన్ని విఛ్ఛిన్నం చేశారు. బడుగు,బలహీన వర్గాల కోసం చంద్రబాబు నాయుడు తెచ్చిన 83 పథకాలు జగన్ రద్దు చేశారు. చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోతో వైసీపీ నేతలు గింగిరాలు తిరుగుతున్నారు. ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందిచేందుకు మహాశక్తి పథకం తెచ్చాం. ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. 18- నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1500, ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ. 15 వేలిస్తాం. యువతకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా, రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందజేస్తాం,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం, కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తాం. పి -4 ఫార్ములాతో పేదల్ని ధనికులుగా చేస్తాం. రాబోయేది పేదల ప్రభుత్వం, టీడీపీ ప్రభుత్వమేనని పంచుమర్తి అనురాధ అన్నారు.

# జగన్ పల్లకీ మోస్తున్న మాదిగలు... పల్లకి ఎక్కేది ఎప్పుడు?



వైసీపీ మాదిగలు ఎల్లప్పుడూ జగన్ పల్లకీ మోసే బోయీలుగానే ఉంటారా? పల్లకీ ఎక్కరా? అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి ముమ్మాటికి మాదిగ ద్రోహి అని... ఏ సమావేశంలో కూడా జగన్‌రెడ్డి మాదిగలకు సముచిత స్థానం కల్పించలేదన్నారు. జగన్ మాదిగ ద్రోహి కాకపోతే... మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపాలన్నారు. టీడీపీ హయాంలో అమరావతిలో డా.బి.ఆర్‌అంబేడ్కర్ స్మృతివనం మరియు డా.బాబు. జగ్జీవన్‌రామ్ స్మృతి వనాలకు శ్రీకారం చుట్టి పనులు ప్రారంభిస్తే వాటిని ఎందుకు రద్దు చేశారు అని ప్రశ్నించారు. విజయవాడ డా.బి.ఆర్ అంబేడ్కర్ స్మృతి వనంతో పాటు, జగ్జీవన్ రామ్ స్మృతి వనంను మీరు ఎందుకు ప్రారంభించలేదు? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ మాదిగ కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకరావు ఇప్పటికి తిరగుతున్న ఇన్నోవా కార్ చంద్ర బాబు హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. AP 27 UB 3237 నెంబర్‌తో ఉన్న కారు సైతం ప్రకాశంజిల్లా వైస్ ఛైర్మన్ గర్నెపూడి సుగుణమ్మ ఉపయోగిస్తున్నారని అది కూడా టీడీపీ హయాంలో చంద్రబాబు కేటాయించిందన్నారు. వైసీపీ ఎంపీ సురేష్‌కు అత్యంత సన్నిహితుడైన రాంబాబు తిరిగే ఇన్నోవా కార్ కూడా చంద్రబాబు హయాంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిందే. మంత్రి మేరుగ నాగార్జున సన్నిహితుడు చంటి తిరిగే ఇన్నోవా కార్ కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ ఇచ్చిందే. స్టేట్ ఎడ్యుకేషన్ బోర్డు డైరెక్టర్ విశ్వనాథం తిరిగే ఇన్నోవా కార్ కూడా టీడీపీ హయాంలో కేటాయించిందే. టెక్కలి వైసీపీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నారాయణరావు తిరిగే ఇన్నోవా కారు కూడా చంద్రబాబు హయాంలో ఇచ్చిందే. వైసీపీ పాలనలో పధవులు అనుభవిస్తున్న మాదిగ నాయకులు అందరు జగన్ రెడ్డి పల్లకి మోస్తున్నారు తప్పితే ఎక్కటానికి ఏ రోజూ ప్రయత్నం చేయకపోవడం బాధాకరం. విదేశీ విద్యకు మాదిగ బిడ్డలను వైసీపీ ప్రభుత్వం ఎంత మందిని పంపించిందో చెప్పే ధైర్యం ఉందా? అని రామయ్య ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వంలో విదేశీ విద్య ద్వారా ఎంత మందిని విదేశాలకు పంపించారో చెప్పగలరా? లిడ్‌క్యాప్‌ను పూర్తిగ నీర్వర్యం చేసింది జగన్‌రెడ్డి కాదా? మాదిగ నాయకులు దీనిపై నోరు ఎత్తగలరా? డప్పు కళాకారులకు ఆనాడు చంద్రబాబు, పింఛన్లు ఇస్తే, జగన్‌రెడ్డి ఆ పింఛన్లు నీర్వర్యం చేసి మాదిగలను అన్యాయం చేసిన మాట నిజం కాదా? పేద చర్మకారులకు చంద్రబాబు పింఛన్లు ఇస్తే జగన్ రెడ్డి వాటిని నిలిపేచింది నిజం కాదా? చంద్రబాబు ప్రభుత్వంలో మాదిగలకు అందించిన సాయం, నేడు జగన్ ప్రభుత్వం మాదిగలకు అందించిన సాయం పై సజ్జల రామకృష్ణారెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా?' అని వర్ల రామయ్య సవాల్ విసిరారు.

# ఆంధ్రప్రదేశ్‌ను ఆందోళన ప్రదేశ్‌గా మార్చారు

- ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ చేయడం క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావు విమర్శ



భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, పేకాట క్లబ్బులు, లిక్కర్ మాఫియాతో విశాఖ ప్రతిష్టను జగన్ రెడ్డి దిగజారుస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు విమర్శించారు. తాజాగా వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసి 24 గంటలపాటు నిర్బంధించి డబ్బు డిమాండ్ చేశారంటే.. సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు ఈ సంఘటన అద్దం పడుతోందని గురువారం ఒక ప్రకటనలో కళా వెంకట్రావు ధ్వజమెత్తారు. వైసీపీ ఎంపీ భార్య కుమారుడితో పాటు ఆడిటర్‌ను కూడా కిడ్నాప్ చేయడంపై హోంమంత్రి, ముఖ్యమంత్రి, డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. కిడ్నాప్ విషయాన్ని బయటకు రాకుండా రహస్యంగా దాచాల్సిన అవసరం ఏంటి? ఆర్థిక నగరంగా ఎదగాల్సిన విశాఖపట్నాన్ని క్రైం కేపిటల్‌గా మార్చారు, రికార్డులను తారుమారు చేస్తూ, భూములను బలవంతంగా లాక్కుంటూ ల్యాండ్ మాఫియా కేంద్రంగా ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు మార్చారన్నారు. భూకబ్జాలు, భూకుంభకోణాలపై మీడియాలో ప్రతిరోజూ కథనాలు వస్తున్నా ప్రభుత్వం ఒక్క రోజు కూడా స్పందించిన దాఖలాల్లేవన్నారు. స్పందిస్తే ఇలాంటి ఘటనలు జరిగేవా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో ఈ నాలుగేళ్లలో జరిగినన్ని కుంభకోణాలు దేశంలో ఎక్కడా జరిగి ఉండవన్నారు. రైతు తన భూమిలో సాగు చేస్తుండగానే అతనికి తెలియకుండా ఆ భూమిని వేరే వారి పేరుతో రికార్డులు మార్చిన ఘటనలు ఉత్తరాంధ్రలో చోటు చేసుకున్నాయని విమర్శించారు. జగన్ రెడ్డి పాలనలో ప్రకృతి సృష్టించిన విపత్తులు సృష్టించిన బీభత్సం కంటే.. వైసీపీ నేతలు చేసిన ఆగడాలే ఎక్కువన్నారు. గత 4 సంవత్సరాలుగా విశాఖ సహా ఉత్తరాంధ్రలో జరిగిన భూలావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలి. తాజాగా చోటు చేసుకున్న ఘటనకు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యం, దోపిడీలే కారణమన్నారు.

చైతన్యరథం

# కొండెక్కనున్న 24 లక్షల ఎల్.ఈడీ వీధి దీపాలు

- జగన్ నిర్వాకంతో అటకెక్కిన మరోగొప్ప ప్రాజెక్ట్
- వీధి దీపాల నిర్వహణలో చేతులెత్తిసిన జగన్ ప్రభుత్వం
- అంధకారంలో మునిగిపోనున్న రాష్ట్రం
- కేంద్ర సంస్థ ఈ.ఈ.ఎస్.ఎల్ కు. రూ.651.55 కోట్లు బకాయి పెట్టిన సర్కార్
- బకాయిలు చెల్లించకపోవడంతో కోర్టుకెక్కిన ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థ
- ఈ.ఈ.ఎస్.ఎల్ నోటీసులపై అప్పటి పంచాయతీరాజ్ మంత్రి పెద్దిరెడ్డి, ఇప్పటి మంత్రి బూడిముత్యాలనాయుడు ఏంసమాధానం చెబుతారు?
- లక్షల కోట్ల అప్పులు తెస్తున్న జగన్... ఈ.ఈ.ఎస్.ఎల్‌కు చెల్లించాల్సిన రూ.651.55 కోట్లు 4 ఏళ్లుగా ఎందుకు చెల్లించలేదు?
- ప్రభుత్వంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపాటు




జగన్మోహన్ రెడ్డి సర్కార్ నిర్వాకంతో, చంద్రబాబునాయుడు రాష్ట్రహితం కోసం చేపట్టిన అనేక ప్రాజెక్ట్‌లు అటకెక్కాయని, ఆ కోవలో తాజాగా ఎల్.ఈ.డీ వీధి దీపాల ప్రాజెక్ట్ చేరిందని, టీడీపీ ప్రభుత్వం గతంలో దేశంలో మరేరాష్ట్రం అమలుచేయని విధంగా ఏపీలో వీధిదీపాల ప్రాజెక్ట్ దిగ్విజయం చేపట్టింది. అలాంటి ప్రాజెక్ట్‌ను నిర్వీర్యం చేసిన జగన్, రాష్ట్రాన్ని చీకట్లపాలు చేశాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**టీడీపీ హయాంలో రికార్డుస్థాయిలో 24లక్షల ఎల్.ఈ.డీ వీధి దీపాల ఏర్పాటు**

"ఎల్.ఈ.డీ వీధిదీపాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలు, పట్టణాల్లోని వీధుల్లో మంచికాంతి ఉండటంతో పాటు, విద్యుత్ వినియోగం కూడా ఆదా అవుతుంది. సాధారణ లైట్లతో పోలిస్తే, ఎల్.ఈ.డీ విద్యుత్ దీపాలు విద్యుత్ వాడకాన్ని తక్కువ తీసుకుంటాయి. వీధిదీపాల ఏర్పాటుకు పంచాయతీలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు తక్కువఖర్చు అవుతుంది. ఆ విధంగా మిగిలిన సొమ్మును ఇతర కార్యక్రమాలకు ఖర్చుపెట్టడానికి వీలుంది. ఏ గ్రామ, పట్టణ, నగరాభివృద్ధికి అయినా వీధిదీపాలు సంకేతంగా నిలుస్తాయని చెప్పడం అతిశయోక్తికాదు. చంద్రబాబు హయాంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా రికార్డుస్థాయిలో దాదాపు 24లక్షల ఎల్.ఈ.డీ వీధిదీపాలు ఏర్పాటు చేయించారు. దేశంలోనే మూడోవంతు ఎల్.ఈ.డీలైట్ల ఏర్పాటుతో చంద్రబాబు ప్రభుత్వం ఆనాడు సరికొత్త రికార్డులు సృష్టించింది.

**300 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదాతో పాటు, రూ.180కోట్ల ఖర్చు ఆదా**

కేంద్రప్రభుత్వం ప్రారంభించిన పథకాన్ని అందిపుచ్చుకున్న చంద్రబాబునాయుడు, వీధిదీపాలప్రాజెక్ట్‌ను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేశారు. నాడు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రిగా ఉన్న టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేష్ కూడా వీధిదీపాల ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయన నిర్దేశకంలో వీధిదీపాలు ఏర్పాటు చేసే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా అమలైంది. అటువంటి గొప్పప్రాజెక్ట్ ను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈ.ఈ.ఎస్.ఎల్)ను నాలుగు పీ.ఎస్.యూ.లు కలిపి ఏర్పాటు చేశాయి. ఆ నాలుగు పీ.ఎస్.యూ.లు ఏమిటంటే ఎన్.టీ.పీ.సీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు. ఈ నాలుగు సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా వీధిదీపాలు ఏర్పాటు చేయడం కోసం ఈ.ఈ.ఎస్.ఎల్ ను ఏర్పాటు చేశాయి. ప్రధాని మోదీ ప్రారంభించిన ఎన్.ఎమ్.ఈ.ఈ.ఈ (నేషనల్ మిషన్ ఆఫ్ ఎన్ హాన్స్ ఎనర్జీ అఫీషియ న్సీ) మిషన్లో స్ట్రీట్ లైట్ నేషనల్ ప్రోగ్రామ్ చాలా కీలకమైందిగా నిలిచింది. స్ట్రీట్ లైట్ నేషనల్ ప్రోగ్రామ్ పర్యవేక్షణకోసం నోడల్ ఏజెన్సీగా ఈ.ఈ.ఎస్.ఎల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దానిద్వారా చంద్రబాబు రాష్ట్రంలో 23,69,000 ఎల్.ఈ.డీ వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. దానికి సంబంధించి రెండు ఒప్పందాలు చేసుకున్నారు. రాష్ట్రంలో 10లక్షల వీధిదీపాలు అమర్చేలా 17-07-2017న ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థతో మొదటి ట్రైపాట్ ఒప్పందం చేసుకున్నారు. తరువాత 27-12-2018న మరో 11,90,000 వీధిదీపాలు ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు. రెండు ఒప్పందాల ద్వారా మొత్తం రాష్ట్రంలో 21,90,000 వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. తరువాత అవిసరిపోలేదని మరో 1,79,000 వీధిదీపాల ఏర్పాటుకు మరోఒప్పందం ఈ.ఈ.ఎస్.ఎల్‌తో చేసుకున్నారు. మొత్తంగా 23,69,000 వీధిదీపాలను అమర్చారు. ఇది దేశంలోనే రికార్డ్ గా నిలిచింది. దేశవ్యాప్తంగా అమర్చిన ఎల్.ఈ.డీ దీపాల్లో మూడోవంతు ఏపీలోనే అమర్చారు. తద్వారా సంవత్సరానికి 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదాతోపాటు, రూ.180కోట్ల విద్యుత్ ఖర్చు కూడా తగ్గనున్నట్టు ఆనాడు పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న నేటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తెలియచేశారు. అంతేకాకుండా నాడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న నారాలోకేశ్ కృషి ఈప్రాజెక్ట్ అమల్లో ఎంతగానో ఉందని కొనియాడారు. ఆరోజున జవహర్ రెడ్డి తోపాటు, రాష్ట్ర ఇంధనశాఖకార్యదర్శిగా ఉన్న అజయ్ జైన్ కూడా ఈ ప్రాజెక్ట్ ను కీర్తించారు. అలాంటి గొప్పప్రాజెక్ట్ జగన్ ప్రభుత్వంలో పూర్తిగా అటకెక్కింది.

**జగన్ సర్కార్ కు లీగల్ నోటీసులు ఇచ్చిన ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థ**

వీధి దీపాల ఏర్పాటుకు ఈ.ఈ.ఎస్.ఎల్ విభాగం పెట్టిన ఖర్చుని రాష్ట్రప్రభుత్వం ఏటా కొంత మొత్తం చొప్పున తిరిగి చెల్లించాలి. ఎల్.ఈ.డీ విద్యుత్ దీపాల ఏర్పాటుతో ప్రభుత్వానికి విద్యుత్ ఛార్జీల రూపంలో మిగిలిన సొమ్ములో 80 శాతం సొమ్మును ఈ.ఈ.ఎస్.ఎల్ కు ప్రతిఏటా చెల్లించాలి. ఈ విధంగా టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 23,69,000 వీధి దీపాలు అయినఖర్చుని రాష్ట్రప్రభుత్వం ఏటా కొంతచొప్పున ఈ.ఈ.ఎస్.ఎల్ కు వారుపెట్టిన పెట్టుబడికింద చెల్లించాలి. కానీ దురదృష్టవశాత్తూ 2019లో అధికారం లోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి సర్కార్, ఈ.ఈ.ఎస్.ఎల్ కు నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేసింది. జగన్ సర్కార్ తమకు ఇవ్వాల్సిన రూ.651.55కోట్లు చెల్లించాలని ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థ ఎన్నిసార్లు కోరినా ముఖ్యమంత్రి, సంబంధితశాఖ మంత్రి స్పందించలేదు. దాంతో చివరకు సదరు సంస్థ లీగల్ నోటీసులు జారీచేసింది. తక్షణమే బకాయిలుచెల్లించకపోతే గతంలో రాష్ట్రప్రభుత్వంతో చేసుకున్న ఎల్.ఈ.డీ వీధిదీపాల ఒప్పందాలు రద్దుచేస్తామని హెచ్చరించింది. ఏపీప్రభుత్వం చెల్లించాల్సిన రూ.651.55కోట్లకు సంబంధించి, ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థ జగన్ ప్రభుత్వానికి కొత్తగా నోటీసులిచ్చింది. గతంలో ఏపీప్రభుత్వంతో కలిసి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 24లక్షల వీధిదీపాల ప్రాజెక్ట్ నిర్వహణకు సంబంధించి చేసుకున్న ఒప్పందాలను రద్దు చేస్తామని, జగన్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థ జగన్ సర్కార్‌కు లీగల్ నోటీసులు ఇచ్చింది.

చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్.ఈ.డీ వీధిదీపాలప్రాజెక్ట్‌ను నీరుగార్చిన ఘనత ఈముఖ్య మంత్రికే దక్కింది.

**కేంద్రప్రభుత్వ సంస్థ ఈ.ఈ.ఎస్.ఎల్ బకాయిల కోసం ఏపీ ప్రభుత్వానికి నోటీసులివ్వడం, ముఖ్యమంత్రికి సిగ్గుచేటుకాదా?**

ఎల్.ఈ.డీ వీధిదీపాల ప్రాజెక్ట్ టీడీపీ ప్రభుత్వం ఎంతసమర్థవంతగా అమలు చేసిందో అప్పటి పంచాయతీరాజ్ శాఖకార్యదర్శి, ఇప్పటిరాష్ట్ర చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి బాగాతెలుసుకదా! వీధిదీపాలఏర్పాటుతో ప్రతిసంవత్సరం ప్రభుత్వానికి రూ.180కోట్లు ఆదాఅవుతాయని, 300మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా అవుతుందని ఆయనేగతంలో చెప్పారుకదా! అన్నితెలిసినవ్యక్తి, మరిప్పుడు ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థకు బకాయిలు చెల్లించమని ముఖ్యమంత్రికి ఎందుకుచెప్పడు? ప్రజలసొమ్మును, ప్రభుత్వఆస్తుల్ని మింగేయడమేతప్ప, ఇలాంటి మంచిపనులకు డబ్బులు కట్టరా? ఇలాచేస్తే భవిష్యత్ లో ఏకేంద్రప్రభుత్వ సంస్థ అయినా రాష్ట్రంలో ఏప్రాజెక్ట్ అయినాచేపడుతుందా? రాష్ట్రప్రభుత్వానికి నిధులిస్తుందా? జగన్ నిర్వాకంతో రాష్ట్ర పరువుప్రతిష్టలు పూర్తిగా మంటగ లుస్తున్నాయి. ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థకు ఏపీప్రభుత్వం తక్షణమేకట్టాల్సిన బకాయిలు కట్టకపోతే, రాష్ట్రమే చీకటిమయం కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజాధనంలూటీలో పెడుతున్నశ్రద్ధను ఇలాంటి మంచిపనులపై చూపడంలేదు. కేంద్రప్రభుత్వసంస్థ బకాయిలకోసం ఏపీ ప్రభుత్వానికి లీగల్ నోటీసులుఇవ్వడం, ప్రజలకు, ముఖ్యమంత్రికి సిగ్గుచేటు కాదా? రాష్ట్రప్రతిష్టను ఇలాదిగజార్చుతున్న ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని ఉద్ధరించినట్టు పెద్దపెద్ద ఉపన్యాసాలిస్తున్నాడు. విచ్చల విడిగా అప్పులు చేయడం, ప్రజల్ని లూటీచేయడం ఆసొమ్మంతా మింగేయడం తప్ప జగన్ చేసిందిశూన్యం. మున్ముందు రాష్ట్రంలో ఒక్కఎల్.ఈ.డీ వీధిదీపం ఆరిపోయినా అందుకు ముఖ్యమంత్రే బాధ్యతవహించాలి. అలా జరక్కుండా ఉండాలంటే ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థకు చెల్లించాల్సిన సొమ్మును తక్షణమే చెల్లించి, చంద్రబాబునాయుడు, లోకేశ్ రాష్ట్రంలో వెలుగులు నింపిన ప్రాజెక్ట్ ను కొనసాగించాలి" అని పట్టాభి డిమాండ్ చేశారు.

**ఈ.ఈ.ఎస్.ఎల్ సంస్థకు ఏపీ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది?**

రాష్ట్రంలో ఎక్కడ వీధిదీపం వెలగకపోయినా ప్రభుత్వానికి తెలిసేలా చంద్రబాబు ఎలర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ఏర్పాటుచేసి, రాష్ట్రమంతా వెలుగులునింపారు. రాష్ట్రంలో ఏసమయానికి ఎన్నిఎల్.ఈ.డీ వీధిలైట్లు ఆన్ అయ్యాయి.. ఏ టైమ్ కి వాటిని ఆపేశారనే వివరాలు తెలిసేలా సెంట్రలైజ్డ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. అలాంటిప్రాజెక్ట్‌ను గతంలో పంచాయతీరాజ్ శాఖమంత్రిగాఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూకుమ్మడిగా నాశనం చేశారు. జగన్ నిర్వాకంతో వీధిదీపాల ప్రాజెక్ట్ పూర్తిగా అటకెక్కి రేపట్నుంచి రాష్ట్రం చీకట్లపాలు కానుంది. లక్షలకోట్ల అప్పులుతెస్తున్న జగన్ సర్కార్, ఈ.ఈ.ఎస్.ఎల్ కు చెల్లించాల్సిన రూ.651.55 కోట్లు 4ఏళ్లుగా ఎందుకు చెల్లించలేదు ఈ.ఈ.ఎస్.ఎల్ నోటీసులపై అప్పటి పంచాయతీరాజ్ శాఖమంత్రి పెద్దిరెడ్డి, ఇప్పటి మంత్రి ఉపముఖ్యమంత్రి బూడిముత్యాలనాయుడు ఏం సమాధానం చెబుతారు?

చైతన్యరథం

# ఒలింపిక్స్‌లో జూదం నిర్వహిస్తే ఏపీకే అగ్రస్థానం

- వైసీపీ నేతల కనుసన్నల్లో జూదం మాఫియా
- పేకాటకు అడ్డాగా చిలకలూరిపేటను మార్చారు
- రాష్ట్రప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

రాష్ట్రంలో వైసీపీ నేతల కనుసన్నల్లో జూదం మాఫియా నడుస్తోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. చిలకలూరిపేటలోని తన నివాసంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి రజిని అండదండలతో ఆమె కుటుంబసభ్యులు జూదం మాఫియాను పోషిస్తున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. జూదం లేని రాష్ట్రంగా చేశామని అసెంబ్లీలో సీఎం జగన్ ప్రగల్భాలు పలికారని... జగన్ చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఉండటం లేదన్నారు. అధికారపార్టీ నేతలకు పేకాట కేంద్రాలు కాసుల కురిపిస్తున్నాయని అన్నారు. ఒలింపిక్స్‌లో జూదం నిర్వహిస్తే ఏపీ అగ్రస్థానంలో ఉంటుందని, 29 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్‌గా నిలిచే అవకాశం ఉందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. సీనియర్ సిటిజన్స్ క్లబ్‌లను మాత్రం మూసేసి.. అనధికారికంగా అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో విచ్చలవిడిగా పేకాట క్లబ్‌లు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో చిలకలూరిపేటను పేకాటకు అడ్డాగా మార్చారని.. అపార్ట్‌మెంట్లలో, బజార్లలో పేకాట నడుస్తోందని ప్రత్తిపాటి అన్నారు. మంత్రి విడదల రజిని సహకారంతోనే యథేచ్ఛగా పేకాట నిర్వహిస్తున్నారని... మూడు పువ్వులు... ఆరు కాయలుగా కోతముక్కను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. చిలకలూరిపేటలో జూదం ద్వారా కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని... పేకాట క్లబ్‌ల



ద్వారా మంత్రి రజిని కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని తెలిపారు. అనధికారికంగా పేకాట క్లబ్‌లోనే మద్యం సహా అన్నీ సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. కంటిచూపు మేరలో ఉన్న చిలకలూరిపేటలో జరిగేది సీఎం జగన్‌కు కనిపించట్లేదా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. సీనియర్ సిటిజన్స్ ఆడుకునే క్లబ్‌లు మూసేసి అనధికారికంగా పేకాట క్లబ్‌లు తెరిచారని.. వైకాపా నేతల జేబులు నింపుకునే దురుద్దేశం స్పష్టంగా కనబడుతోందని ప్రత్తిపాటి చెప్పారు. సీఎం జగన్, మంత్రి రజిని పుణ్యాన రాష్ట్రంలో ఎన్నో పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని.. ఆడబిడ్డల తాళిబొట్లు తెగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలో జరుగుతున్న ఈ తతంగం ఎస్ఈబీ, పోలీస్‌శాఖకు కనిపించట్లేదా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఎవరికి అందేవి వారికి అందుతున్నాయని.. రూ.కోట్లలో చేతులు మారుతున్నాయని అన్నారు. విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ సొంత నియోజకవర్గంలో ఎస్సీ కులానికి చెందిన కృష్ణయ్య చనిపోతే ఏం చేస్తున్నారని? .. సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఎస్సీలకు రక్షణ ఉందా? అని ప్రశ్నించారు. జూదాన్ని నియంత్రించి, నిర్వాహకులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని. మాటలు కాకుండా చేతల్లో చూపించాలని సీఎం జగన్‌ను డిమాండ్ చేస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు.

# విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ నేతల 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం

రాజమండ్రి మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో ప్రజలకు వివరించే భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని కండ్రిక కాలనీలో గురువారం టీడీపీ శ్రేణులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లుక్కా సాయిరాం ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిరాం ప్రసాద్ మాట్లాడుతూ... చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు జిల్లాలోని ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు చదువుకునేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, ప్రతీ నెల మహిళకు 1500 రూపాయలు ఫించను కింద లబ్ధి, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటం ద్వారా ఆ కుటుంబాలను ఆదుకునే అవకాశం దొరుకుతుందన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ద్వారా బీసీల జీవితాలకు ఒక



రక్షణ దొరుకుతుందన్నారు. రాష్ట్రంలో సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదం ప్రజల్లో బలంగా ఉందన్నారు. జగన్ రెడ్డి రాక్షస పాలనను అంత మొందించి, రామరాజ్యం తీసుకురావడానికి మనమంద రం పసుపు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టీయుసీ ఉపాధ్యక్షులు పరుచూ రి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం కన్వీనర్ సుర వరపు నాగరాజు, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి వింజమూరి సతీష్ బాబు, సెంట్రల్ నియోజక వర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు కుంభా రమణబాబు, డివిజన్ ఇన్‌ఛార్జ్ పలగాని. శివ, టిడిపి సీనియర్ నాయకులు కంకణాల బాబు, గొర్ల కోటేశ్వరరావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు తేళ్ల భవాని, డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబు, పలగాని శంకర్, రహీం, రంగ నాథ్ గౌడ్, నాగమ్మ, పిచ్చమ్మ, విక్టోరియా, రాణి, రత్న డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సత్తెనపల్లి టీడీపీ నేతలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పిలుపు

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ సామాన్యులను అనేక ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సత్తెనపల్లి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన... మహానాడు వేదికగా రూపొందించిన టీడీపీ మినీ మ్యానిఫెస్టోలోని భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ మేరకు గురువారం సత్తెనపల్లి పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు జాన్‌బాబు, టైలర్ సైదా ఆధ్వర్యంలో పలువురు మైనార్టీ నాయకులు కన్నాను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే రోజుల్లో సత్తెనపల్లి పట్టణంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేతలకు కన్నా సూచించారు. 2024 ఎన్నికల్లో సత్తెనపల్లిలో టీడీపీ జెండా ఎగిరేలా కష్టపడి పనిచేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ మరియు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

▼ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుని కలిసి వినతి పత్రం అందించిన టీఎన్‌టీయుసి నాయకులు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ (రెగ్యులరైజేషన్) చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం తెలుగునాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ - 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీ సుంకర విష్ణుకుమార్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీ ఎన్ టీ యు సి నాయకులు కలెక్టర్‌కి వివరిస్తూ.. 2023 జూన్ 7 వ తేదీన (బుధవారం) జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 2014 జూన్ 2 వ తేదీ నాటికి 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న 10,117 మంది కాంట్రాక్ట్ కార్మికులను మాత్రమే క్రమ బద్ధీకరణ (రెగ్యులరైజేషన్) చేస్తున్న ట్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రక టించారు. ఆ నిబంధనల వలన అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్ సోర్సింగ్ కార్మికులు నష్ట పోతున్నారు. కనుక ప్రభుత్వం పెట్టిన నిబంధనలు తొలగించి అందరిని రెగ్యులర్ చెయ్యాలి అని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాము అన్నారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి గారు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు అందరినీ క్రమబద్ధీకరణ (రెగ్యులరైజ్) చేస్తాము అని హామీ ఇచ్చి ఉన్నారు. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక నిబంద నల పేరుతో 10,117 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తాను అని ప్రకటించడం అన్యాయం. అప్పుడు ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీ ప్రకారం నేడు ప్రభుత్వ అధినేతగా ఈ రాష్ట్రంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు అందరినీ (రెగ్యులరైజ్) క్రమబద్ధీకరణ చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్ టీ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రెంటపల్లి శ్యామ్, మ్నెకర ఆదిబాబు, ఎన్టీఆర్ జిల్లా టీ ఎన్ టీ యు సి అధ్యక్షులు సుంకర విష్ణుకుమార్, పళ్లెం సుబ్బారావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం టీ ఎన్ టీ యు సీ అధ్యక్షులు గరిమెళ్ళ చిన్నా, ముని అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మేనమామనంటూ కంసమామలా మారిన జగన్

▲ విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన వైసీపీ ప్రభుత్వం

▲ గుంటూరులో 'ఫీజు ఎక్కడ కంస మామ' పోస్టర్ ఆవిష్కరించిన టీడీపీ నేతలు



రాష్ట్రంలో కళాశాలలు, పాఠశాలలు పునఃప్రారంభమైనప్పటికి... విద్యార్థులకు అందాల్సిన పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ఇతర సౌక్యరాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యారంగాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టుపట్టించిందని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా తెలుగు విద్యార్థి ఆధ్వర్యంలో "ఫీజు ఎక్కడ కంస మామ" అనే పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... నాడు-నేడు అంటూ పాఠశాలలు మూడొంతులు మూసివేసిన ముఖ్యమంత్రి విద్యార్థులకు కిట్స్ అంటూ నాసిరకం బాగ్స్, షూస్ బట్టలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. స్కాలర్షిప్స్ పూర్తిగా విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అందని పరిస్థితి నెలకొందని, విద్యార్థులకు వసతి దీవెన, విద్యాదీవేన, విద్యా కానుకలు అంటూ విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి కొత్తరకం దందాకు తెరలేపారని ధ్వజమెత్తారు. ఉన్నత విద్యా విధానం అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత స్థాయి విద్యవరకు నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జిల్లా తెలుగు విద్యార్థి అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణ మాట్లాడుతూ... పాఠశాలలు, కళాశాలలు పున: ప్రారంభిస్తున్నా విద్యా వ్యవస్థలో మార్పులు లేకపోవడం దారుణమన్నారు. అమ్మఒడి పథకం ద్వారా రూ.15 వేలు ఇస్తానని చెప్పి దానిలో కోతలు విధించారు. పిల్లలకి ఇచ్చే స్కాలర్షిప్, హాస్టల్ వసతిలో పెత్తనం చేయడానికి నువ్వు ఎవరు జగన్మోహన్ రెడ్డి... అని ప్రశ్నించారు. నాడు- నేడు పేరుతో విద్యా వ్యవస్థని నాశనం చేశావు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన డ్రాప్ ఔట్స్ తప్ప కాలేజీలో అడ్మిషన్ లేవు. పిల్లలు జగన్ మామ అని కాదు కసాయి మామ అని పిలవాలన్నారు. గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... "నిబంధనల పేరిట రాష్ట్ర వ్యాప్తంగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎలాంటి విద్యా పథకాలు అందని పరిస్థితి నెలకొంది. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు రాష్ట్రంలో సర్వనాశనం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి.

అధికారంలోకి వచ్చిన మొదలు వైసీపీ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ మీడియా ముందుకు వచ్చి బుకాయించడం తప్ప చేసింది ఏమిలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పూర్తిగా తగ్గిపోవడానికి ప్రధాన కారణం చేతగాని పరిపాలనా వ్యవస్థ." అని డేగల ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శేషగిరిరావు, కంచర్ల శివరామయ్య, బొబ్బిలి రామారావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, మేళం సైదయ్య, పినపాటి జీవన్, కన్యదార హరీష్, కుంచకర్ల ధర్మతేజ, ఏలూరి నరేంద్ర, నూకవరపు సిద్దార్థ, మన్నవ రఘు, సాయి, తేజ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గంలో బీసీల భరోసా బాట సమావేశం



శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ కమిటీ పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ పార్టీ కార్యాలయంలో బీసిల భరోసా బాట బీసీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పుట్టపర్తి మండలం బీసీ కమిటీలో సభ్యులు, అధ్యక్షత వహిం చిన హిందూపూర్ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య మాట్లాడుతూ టీడీపీ అధిష్టానం అదేవిదంగా టీడీపీ పుట్టపర్తి ఇంచార్జి శ్రీ పల్లె రఘు నాథ్‌రెడ్డికి అత్యంత భారీ మెజారిటీతో గెలిపించు కోవలసినదిగా రంగయ్య కోరడమైనది. నమ్మకంతో పార్టీని అధి కారంలోకి రావడానికి అహర్నిశలు పనిచేసే పార్టీ, మహానాడులో చంద్రబాబు ప్రకటించిన, "భవిషత్తుకు గ్యారంటీ "పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా హిందూపూర్ పార్లమెంట్ అధ్యక్షులు రంగయ్య, టీడీపీ వడ్డెర సాధికార రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్,రాష్ట్ర కురభ సాధికార కన్వీనర్ రమణ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహాలు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కోళ్లకుంట ఆంజనప్ప, రాష్ట్ర కన్వీనర్ గాండ్ల విశాలక్ష్మి, పుట్టపర్తి పంచాయతీ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పేదానికి.. చేసేదానికి పొంతన లేదు

▼ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

రాజకీయాలలో ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పనిచేశారని, వారంతా ప్రజలకు చెప్పిన మాటలను నిలబెట్టుకునేందుకు పనిచేశారని, కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రజలకు చెప్పేదొకటి చేసేది మరోకటి అని విజయవాడ ఎన్టీఆర్ జిల్లా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గురువారం ఉదయం 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గద్దె రామోహన్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 4వ డివిజన్ వరలక్ష్మీ నగర్కు చెందిన రాసిశెట్టి నాగరాజుకు ఇంటి నిర్మాణం నిమిత్తం రూ.10వేలు, 20వ డివిజన్కు చెందిన బావిరెడ్డి రామకృష్ణకు క్యాన్సర్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి తమ ప్రభుత్వం ఎక్కడా ఏ ఒక్కరికి ఫించన్ తొలగించలేదని బహిరంగ సభల్లో ఆయనే స్వయంగా చెబుతున్నాడని, కాని వాస్తవంగా ప్రతి డివిజన్లో కూడా వందలాది మందికిపైగానే అర్హులైన ఫించను దారులకు వివిధ కారణాలను చూపించి ఫించను తొలగించారని గద్దె రామమోహన్ చెప్పారు. జగన్మోహన్రెడ్డి చెప్పేది ఒకటి చేసేది మరోకటి అని ఈ విషయంలో స్పష్టమైందన్నారు. ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వ వ్యవస్థలను కూడా సర్వనాశనం చేస్తున్నాడని గద్దె రామమోహన్ ఆరోపించారు. సొంత పత్రిక, టీవీ ఛానల్ ఉ న్న ఏకైక రాజకీయపార్టీ దేశంలో ఒక్క వైఎస్సార్ సీపీకేనని అన్నారు. కాని జగన్ మోహన్రెడ్డి తనకు పత్రిక, ఛానల్ లేదని చెబుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయన్నారు. సంక్షేమ పథకాల



ముసుగులో జగన్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు కోట్లాది రూపాయలు దోచుకున్నారని, పప్పు బెల్లాలకు ఇచ్చే సొమ్ముకు, ప్రజల వద్ద నుంచి సిస్తుల రూపంలో దోచుకునే సొమ్ముకు పొంతన ఉండటం లేదన్నారు. జగన్ ప్రభుత్వం రూ.10 ఇచ్చి దానికి కోట్లాది రూపాయలతో ప్రకటనలు ఇచ్చికుని ప్రచారం చేసుకుంటున్నారని, వాస్తవ రూపంలో ఎవరికీ తెలియకుండా రూ.100 కాజేస్తున్నారన్నారు. ఇటీవల బి.జె.పి పెద్దలు కూడా జగన్ అవినీతికి అంతుపొంతూ లేదని అంటున్నారని, ఆయన అవినీతిపై కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని గద్దె రామమోహన్ కోరారు. వచ్చే ఎన్నికల్లో ఓటుకు ఎంత ఇచ్చినా జగన్కు ఓటు వేయమని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారని గద్దె రామమోహన్ అన్నారు. జగన్ వ్యవస్థలను అస్థవ్యస్థం చేస్తున్నాడని ప్రజలు ముక్తకంఠంతో జగన్ విధానాలను తప్పుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశిరావు, వడ్లపట్ల గోపాలకృష్ణ, కొర్రపాటి శ్రీను, మోటేపల్లి చిన్నా, కొడాలి సాయిబాబు, ముళ్ళపూడి నాగేశ్వరరావు, ఈశ్వర్ పేరేఎ, నందమూరి శ్రీను, పోలా మన్మదరావు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యచంద్రులు ఉన్నంతకాలం దేవినేని రమణ, తంగిరాల ప్రభాకర్‌రావు చిరస్థాయిగా నిలిచిపోతారు

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నివాళులు

ఒక సామాన్య కార్యకర్తగా తెలుగుదేశం పార్టీలో సేవలందించి న్యాయవాద వృత్తిలో తనదైన శైలీలో నందిగామ నియోజకవర్గంలో శాసనసభ్యునిగా బల హీన వర్గాలలో ఒక బలమైన ముద్ర వేసిన వ్యక్తిగా స్వర్గీయ తంగిరాల ప్రభాకరరావు నిలిచిపోతారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పేర్కొన్నా రు. తంగిరాల 9వ వర్ధంతిని పురస్కరించు కొని నియోజకవర్గంలోని పరిటాల, కంచికచర్ల ఆయన విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలసి నివాళులు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేవినేని రమణ, తంగిరాల ప్రభాకరరావుల జ్ఞాపకాలను, వారు చేసిన సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువలేరని వారిద్దరు ఈ నియోజక వర్గానికి రెండు కళ్లలాంటివారని సూర్యచంద్రులున్నం త కాలం వారి సేవలను మరువలేమని ఉద్ఘాటిం చారు. ప్రజల గుండెల్లో ఇద్దరూ నేటికీ కొలువై ఉన్నారంటే వారు ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి వర్ణించలేనిదని తెలిపారు. పార్టీని ఎందరూ




వీడినా కష్టకాలంలో ప్రభాకరరావు జెండా భూజాన వేసుకుని అండగా ఉన్నందుకే ఒక సామాన్య కార్యకర్తైన తంగి రాలను గుర్తించి చంద్రబాబు నందిగామ ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేసారు. రెండో పర్యాయం నందిగామ నుండి గెలుపొందిన ఆయన ప్రమాణ స్వీకారం చేయకుండానే అనారోగ్యంతో దైవసన్నిధికి చేరారని తెలిపారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, తంగిరాల పేరు చెపితే అన్ని వర్గాల వారు నేటికీ ప్రశంశిస్తూనే ఉంటారని నాన్న చేసిన ప్రజారంజక పాలనను కొనియాడతారని చెప్పుకొ చ్చారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసా రు. పరిటాల కంచికచర్ల పార్టీ కార్యాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టారు.

## బాబూ రాజేంద్రప్రసాద్ త్వరగా కోలుకోవాలి

- ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



అనారోగ్యంతో రమేష్ ఆసుపత్రిలో ఇటీవలవరకు చికిత్స పొంది, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌ని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ గురువారం పరామర్శించారు. రాజేంద్రప్రసాద్ లాంటి మంచిమనిషికి ఏమీ కాదని, ఆయన మానవత్వం, చేస్తున్న ప్రజాసేవే ఆయన్నికాపాడతాయన్నారు. రాజేంద్రప్రసాద్ త్వరగా కోలుకొని, మునుపటిలా ఉత్సాహంగా టీడీపీకోసం, ప్రజలకోసం పనిచేయాలని ఆమె అభిలషిం చారు. రాజేంద్రప్రసాద్ ను పరామర్శించినవారిలో ఉయ్యూరు మాజీ సర్పంచ్ శ్రీమతి భ్రమరాంబ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజమ్ తుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటిఫణి, ఆకునూరి సర్పంచ్ గోలి వసంత కుమార్, తెలుగు యువత కోడె హరీష్ ఉన్నారు.



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించుకొని నందిగామ పట్టణంలోని ప్రభాకర్ రావు స్మారక ఘాట్ వద్ద, నందిగామ గాంధీ సెంటర్‌లో నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ శ్రేణులు.

# మైనారిటీలకు జగన్‌రెడ్డి ధోఖా

## మైనారిటీలకు ధోఖా

### దారిమళ్లించిన మైనారిటీలకు నిధులు

- మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయకుండా దాదాపు 1,483.62 కోట్ల మైనారిటీ నిధులను దారి మళ్లించారు.

### దురాక్రమణకు గురైన వక్ఫ్ భూములు

- ఏపీలో వక్ఫ్ బోర్డుకు 65వేల ఎకరాల భూములున్నాయి. అందులో 30వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. ప్రభుత్వ పెద్దలే రాబందుల్లా మైనార్టీ భూములను కబ్జాలు చేస్తున్నారు.

### రద్దుచేసిన సంక్షేమ పథకాలు:

1. రంజాన్ తోఫా రద్దు
2. మైనార్టీ కార్పొరేషన్ నిధులు రద్దు
3. దుకాన్ మకాన్ రద్దు
4. విదేశీ విద్యాధరణ పథకం
5. ఎన్టీఆర్ ఉన్నత విద్య
6. దుల్హన్ పథకం
7. మసీదులకు మరమ్మత్తులు లేవు, రంజాన్‌కు నిధులు ఆపేశారు.
8. ఉర్దూ భాషాభివృద్ధికి చర్యలు సూన్యం
9. షాదీఖానాలు నిలిపివేశారు
10. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం.



వైసీపీ నాయకుల వేధింపులకు బలైన మైనారిటీ విద్యార్థిని మిస్బా

### CAA కు పార్లమెంటు మద్దతు:

- ఎన్.పి.ఆర్., ఎన్.ఆర్.సి.కి వ్యతిరేకంగా ముస్లింలు దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిపితే జగన్ రెడ్డి మాత్రం ఒక్క మాట మాట్లలేదు. ఎటువంటి చర్చ జరపకుండా అసెంబ్లీలో బూటకపు తీర్మానం చేశారు. ఎన్.పి.ఆర్., ఎన్.ఆర్.సి. బిల్లుకు అనుగుణంగా పార్లమెంట్ లో విప్ జారీ మద్దతు తెలిపిన జగన్ రెడ్డి. ముస్లింలను అణచివేసేందుకే జగన్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నింది.

### దుల్హన్ రద్దు

- మైనార్టీ వధువులకు చంద్రన్న రూ.50వేలు సింగిల్ డెస్క్ విధానంలో పెళ్లి మండపంలో అందించారు. రూ. 163.61 కోట్లతో 32,722 మంది మైనార్టీ వధువులకు సాయం అందించారు. అధికారంలోకి వచ్చాక పెళ్లి కానుక మొత్తాన్ని రూ.లక్షకు పెంచుతూ, పథకం పేరును వైఎస్ఆర్ పెళ్లి కానుకగా మార్చి 4 ఏళ్ల తరువాత 4,536 మంది లబ్ధిదారులకు రూ.38.18 కోట్లు అందించి చేతులు దులుపుకున్నారు.

### రంజాన్ తోఫా రద్దు

- ప్రతి పేద ముస్లిం పవిత్ర రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఏటా చంద్రన్న రంజాన్ తోఫాను

అందించింది. టీడీపీ ప్రభుత్వంలో 15 లక్షల కుటుంబాలకు రంజాన్‌తోఫా అందిస్తే వైసీపీ సర్కారు రద్దు చేసింది.

**మైనారిటీల హత్యలు:**

- నంద్యాల పోలీసుల వేధింపులు తట్టుకోలేక సలాం కుటుంబ సమేతంగా రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకోవటం అందర్నీ కలవరపరిచింది.
- నరసరావుపేటలో మసీదు అభివృద్ధి కొరకు ప్రశ్నించిన ఇబ్రహీం అనే పెద్దమనిషిపై వై.యస్.ఆర్. పార్టీ వారు దారుణంగా హత్య చేశారు.
- పలమనేరు స్థానిక వై.యస్.ఆర్. పార్టీ నాయకుడు కూతురు కంటే 10వ తరగతిలో బాగా చదువుతూ స్కూలులో ఎక్కువ మార్కులు సాధిస్తున్న మిస్బా అనే ముస్లిం అమ్మాయికి టి.సి. ఇచ్చి స్కూలు నుండి బయటకు పంపడంతో అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడే విధంగా చేసి చంపారు.
- గురజాల నియోజక వర్గం పిన్నెలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి ఓటు వేశారని వందమంది ముస్లిం కుటుంబాలను ఊరి నుండి తరిమేసి ఈ రోజు వరకు కూడా ఊరిలోకి రాకుండా వై.యస్.ఆర్. పార్టీవారు భౌతిక దాడులు చేస్తున్నారు.
- రాయచోటి పట్టణంలో ముస్లిం అంగన్వాడీ టీచర్ పై అకారణంగా దేశద్రోహ కేసు పెట్టారు.
- గురజాల నియోజవర్గం జింకలపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపైన 80 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులైన ముస్లిం దంపతులపై అన్యాయంగా, అక్రమంగా వై.యస్.ఆర్. నాయకుల ప్రోత్సలంతో హత్యా నేరోపణ 307 క్రింద కేసు పెట్టారు.

**టిడిపి హయాంలో మైనారిటీ సంక్షేమం:**

- 1983కు ముందు చెన్నారెడ్డిని తొలగించడానికి వై.ఎస్ పెట్టిన మతచిచ్చులో అనేకమంది మైనారిటీలు ప్రాణాలు కోల్పోయారు. ఎన్టీఆర్, చంద్రబాబు హైదరాబాద్ లో శాంత నెలకొల్పారు.
- అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మైనార్టీలకు ఆర్థిక పరమైన సహకారం అందించేందుకు 1985లో మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ స్థాపించడమైనది.
- దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లిం బాలిక, బాలురకు ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ స్కూళ్ళను ముస్లింల అధికంగా నివసించే అనేక ప్రాంతాలలో నెలకొల్పటమైనది.
- ఉర్దూ రెండో భాషగా అవిభక్త రాష్ట్రంలో 13 జిల్లాల్లో అమలు
- ప్రత్యేక ఉర్దూ డిఎస్సీ నిర్వహించి 1100 ఉర్దూ టీచర్ల నియామకం.
- ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్పులు ఇతోధికంగా అందించటమే కాకుండ స్టూడెంట్ మెంటెనెన్సు హాస్టల్లో అవసరమైన చోట్ల నెలకొల్పటం, జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పన.
- హజ్ యాత్రికుల సౌలభ్యం కొరకు హైదరాబాద్ నాంపల్లి దగ్గర 11 అంతస్తుల హజ్ హౌస్ నిర్మాణం.
- హైదరాబాద్ నుండి నేరుగా జిద్దా (మక్కా)కు విమాన సదుపాయం కల్పన.
- అవిభక్త రాష్ట్రంలో సుమారు 5000 మసీదులకు మరమ్మత్తులు చేసి పునర్నిర్మాణం.

# తాడేపల్లి యూ-1 జోన్‌పై మాట తప్పిన మంగళగిరి కమలహాసన్ ఆర్కే

- ఇప్పటికీ రైతులను అబద్ధపు హామీలతో మోసం చేస్తున్న ఘనుడు
- రూ. 10 కోట్లు చెల్లించాలని రైతులకు మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని వ్యతిరేకించిన టీడీపీ నాయకులు
- టీడీపీ అధికారంలోకి వస్తూనే ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేకుండానే యూ-1 జోన్ ను రద్దు చేస్తాం



యూ-1 జోన్ ఎత్తివేయాలంటే రూ. 10 కోట్లు చెల్లించాలని తాడేపల్లి, కొలను కొండ, కుంచనపల్లి రైతులకు నోటీసులు జారీ చేయడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో గురువారం తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య రాష్ట్ర జీసీ సెల్ ఉపాధ్యక్షులు ఓలేటి రాము మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మళ్లీ ఫీజు చెల్లించాలన్నసీఆర్డీయే నిర్ణయంపై స్థానిక ఎమ్మెల్యే ఆర్కే, వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం నివాసం పక్కనే ఉన్న రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్కే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎలాంటి ఫీజులు లేకుండా జోన్ తొలగిస్తామని ఎమ్మెల్యే ఆర్కే హామీ ఇచ్చి.. మాటతప్పారని టీడీపీ నాయకులు ఆరోపించారు. తాడేపల్లి యూ-1 జోన్ రైతులను అబద్ధపు హామీలతో ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో యూ-1 జోన్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కరకట్ట కమలహాసన్ ఇప్పటికీ రైతులను వ్యూహాత్మకంగా మోసం చేస్తున్నారంటూ విమర్శించారు. జగన్ విపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్రలో భాగంగా తాడేపల్లికి వచ్చినప్పుడు రైతులు తమ సమస్యలను విన్నవించారు.
అధికారంలోకి రాగానే జోన్ ఎత్తివేస్తానని హామీ ఇచ్చిన జగన్.. ఆ తర్వాత ఏమీ తేల్చలేదన్నారు. జోన్ గురించి 2020 మార్చి నెలలో సీఎం దృష్టికి రైతులు తీసుకుని వెళ్లగా వెంటనే జోన్ రద్దు పరచమని ఆదేశించారు. కానీ అప్పటి నుంచి ప్రతిపక్షం కోర్టులో కేసు వేసిందని రైతులను మభ్యపెడుతూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో కూడా మంగళగిరి కమలహాసన్ సీఎంను తప్పుదోవ పట్టించారని అన్నారు. దీక్ష సమయంలో ఆగస్టు 15-2022న రైతుల వద్దకు వచ్చి సీఎల్.యూ ఛార్జీలు, మరియు ఎటువంటి ఫీజులు లేకుండా జోన్ రద్దు పరుస్తామని గతంలోనే కరకట్ట కమలహాసన్ హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు సీఆర్డీఏ మళ్లీ ఫీజు నిర్ణయించడం ఏమిటని ప్రశ్నించారు. పన్నుల పేరిట ఎకరాకు 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాలనడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా పన్నులు వేయడమేంటని తీవ్రంగా ప్రశ్నించారు. జోన్ ఎత్తివేయాలంటే 180 ఎకరాలకు చెందిన 250 మంది రైతుల నుంచి రూ. 10, 24,25,708 కోట్ల రూపాయలు పన్ను చెల్లించాలని నోటీసులు ఇవ్వడం మరో సారి రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆరోపించారు. వచ్చేది సైకిల్ ప్రభుత్వం, సైకో ప్రభుత్వం పోతుందని, నారా లోకేష్ అఖండ మేజర్టీతో గెలవబోతున్నారని వాఖ్యనించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేకుండానే యూ-1 జోన్ ను నారా లోకేష్ రద్దు చేస్తారని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణ, అద్దంకి మురళి, గోర్ల వేణుగోపాల్ రెడ్డి, తోట సాంబశివరావు, దొంతిరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా టీడీపీ కార్యాలయంలో తంగిరాల వర్ధంతి కార్యక్రమం

- జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు ప్రభాకర్ రావు : నెట్టెం రఘురాం



విజయవాడలోని కృష్ణాజిల్లా టీడీపీకార్యాలయంలో గురువారం కీ.శే.తంగిరాల ప్రభాకర్ రావు 9వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలువేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీడీపీసీనియర్ నేత నెట్టెంరఘురాం మాట్లాడుతూ, తంగిరాల ప్రభాకర్ రావు తనకష్టంతో, ప్రజల అండతో సామాన్యకార్యకర్త నుంచి శాసనసభ్యుడి స్థాయికి ఎదిగారని కొనియాడారు. ప్రభాకర్ రావు నందిగామ, జగయ్యపేట నియోజకవర్గాలప్రజలకు సుపరిచితుడని, నీతినిజాయితీలకు మారుపేరుగా నిలిచారన్నారు. న్యాయవాదిగా పేదలకోసం పాటుపడిన, ప్రభాకర్ రావు మరణం దళితసమాజానికి ఎన్నటికీ పూడ్చలేని లోటన్నారు. ఆయన ఆశయసాధనకోసం పనిచేయడమే టీడీపీనేతలు, కార్యకర్తలకు ఆయనకు అర్పించే నిజమైననివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మాదాల రాజ్యలక్ష్మి (చిన్న తల్లి), బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్, శొంఠి శివరాంప్రసాద్ గౌడ్, పామర్తి కిషోర్ బాబు, దేవరపల్లి ఆంజనేయులు, కోడూరు ఆంజనేయవాసు, పొన్నం రవికుమార్, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరావు గౌడ్, కత్తుల మణికంఠ, ఈమని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం

**డాక్టర్ కాకరవాడ చిన వెంకటస్వామి**



నందికొట్కూరు నియోజకవర్గంలోని పములపాడులో ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో బాగంగా కేసీ కేనాల్లో పని చేస్తున్న కూలీల తో మాట్లాడి వారిసమస్యలను తెల్సుకున్న టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మండల అధ్యక్షులు చెల్లే హరినాథ్ రెడ్డి, అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను వివరించి, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శంకర్ స్వామి, బషీర్, తుమ్మలురు శేఖర్, ఏసు, పములపాడు బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పాలిట కంసమామ జగన్‌రెడ్డి

- అనంతలో 'ఫీజు ఎక్కడ కంస మామ' పోస్టర్ ఆవిష్కరించిన టీడీపీ నేతలు

విద్యార్థుల పాలిట కంసమామగా జగన్‌రెడ్డి నిలిచి పోయారని, విద్యావ్యవస్థను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా సర్వనాశనం చేసిందని అనంతపురం టిడిపి పార్లమెం



ట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి వ్యాఖ్యానించారు. గురువారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 'ఫీజు ఎక్కడ కంస మామ' అంటూ రూపొందించిన ప్రత్యేక గోడ పత్రికలను ఆయన విడుదల చేశారు. విద్యార్థులకు రావలసిన బకాయిలు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలేని పక్షంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చైతన్యరథం

# వైసీపీ సానుభూతిపరులు సభ్యత, సంస్కారం మరిచినా..
# పోలీసులు పట్టించుకోరా?

- పొన్నూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి
- అడ్డుకోవాల్సిన పోలీసులే చోద్యం చూస్తారా?
- పోలీసుల వైఖరిని ఖండిస్తూ పొన్నూరులో ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అధ్వర్యంలో భారీ నిరసన



పొన్నూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు, సానుభూతి పరుల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వాటికి అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులు చోద్యం చూస్తూ ఉండటంతోనే మరింత రెచ్చిపోయి ప్రత్యక్ష దాడులకు పాల్పడుతున్నారని, అధికారపార్టీ నేతలు విచ్చిలవిడిగా ప్రవర్తిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని టీడీపీ సీనియర్ నేత, పొన్నూరు మాజీ శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పచ్చలతాడిపర్రు గ్రామంలో తలెత్తిన శాంతిభద్రతల సమస్యతో పాటు, వైసీపీ నాయకుల సృష్టిస్తున్న అరాచకాలపై ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదంటూ పొన్నూరు టౌన్‌లోని అంబేడ్కర్ బొమ్మ సెంటర్ నుండి రూరల్ స్టేషన్ వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రూరల్ స్టేషన్ ముందు బైటాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "సైకో పోవాలి... సైకిల్ రావాలని. ఇదేమిరాజ్యం ఇదేమిరాజ్యం దోపిడిరాజ్యం దొంగలరాజ్యం" అంటూ టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఆ ప్రాంతం హోరెత్తిపోయింది. అనంతరం డీఎస్పీ జనార్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానికంగా జరుగుతున్న సంఘటనలు, అందులో వైసీపీ నాయకుల పాత్ర, పోలీసుల పక్షపాత వైఖరిని డీఎస్పీకి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ వివరించారు. ప్రశాంతతకు మారుపేరుగా ఉండే పొన్నూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలని, క్రింది స్థాయి అధికారుల పక్షపాత వైఖరిపై కఠిన చర్యలు తీసుకోవాలని నరేంద్ర డీఎస్పీని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడుతూ.... పొన్నూరు నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరని. అలాంటి నియోజకవర్గంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తరచుగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పచ్చల తాడిపర్రు గ్రామంలో అధికారపార్టీ సర్పంచ్ భర్త కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు కోశారనే నెపంతో పలువురు వైసీపీ నాయకులు, సానుభూతిపరులు కర్రలు, ఇనుపరాడ్లతో రెండు గంటల పాటు గ్రామంలో వీరంగం సృష్టిస్తూ కూతవేటు దూరంలో రూరల్ పోలీస్ స్టేషన్ వున్నా, సమాచారం అందుకున్న పోలీసులు రాకపోవటం విస్తుగోలిపే అంశమన్నారు. టీడీపీ జెండా దిమ్మెను వైసీపీ శ్రేణులు ధ్వంసం చేయడంతో పాటు... పలువురు టీడీపీ సానుభూతిపరుల షాపులను ధ్వంసం చేశారని తెలిపారు. వైసీపీ సానుభూతిపరులు సభ్యత, సంస్కారం మరిచి ఒంటిమీద గుడ్డలున్నాయా? లేవా అనే విషయాన్ని మరిచి నిర్లజ్జగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు శాంతిభద్రతలు పరిరక్షణపై దృష్టి సారించి, అసాంఘిక శక్తులకు, విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న కొందరు వైకాపా శ్రేణుల చర్యలను అడ్డుకోవాలని నరేంద్రకుమార్ కోరారు.

ఈ కార్యక్రమంలో పచ్చలతాటిపర్రు పార్టీ అధ్యక్షులు యలవర్తి శేషగిరిరావు, మాజీ %ఫ్రీులజ% సోమేపల్లి శ్రీనివాసరావు, పొన్నూరు నియోజకవర్గ పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు మండలాల పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ, మైలా వెంకట రామ రాజు, బండ్లమూడి బాబురావు, పఠాన్ అహ్మద్ ఖాన్, జాగర్లమూడి సుధీర్ మరియు నియోజకవర్గ, మండలాల, గ్రామాల స్థాయి వివిధ విభాగాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ దోపిడీపై గుంటూరులో ప్రజా బ్యాలట్

**మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన**



వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.57 వేల కోట్ల భారాలు వేశారని. ఫలితంగా అధిక సంఖ్యలో వస్తున్న బిల్లులు కట్టలేక సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. విద్యుత్ బిల్లుల పెంపును నిరసిస్తూ... గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో నసీర్ ప్రజా బ్యాలట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఆయన... ప్రభుత్వం మోపుతున్న భారాలను ప్రజలు సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? అనే విషయాన్ని ప్రజా బ్యాలెట్ ద్వారా చెప్పాలని కోరారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఒక్క సారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని. నాణ్యమైన విద్యుత్ అందించడం జరిగిందన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్... విద్యుత్ ఛార్జీలు పెంపుతో పాటు అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గాలంటే సైకో పాలన పోయి... సైకిల్ పాలన రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ చిట్టిబాబు, గుంటూరు తూర్పు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పోరాట యోధుడు కిసాన్ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య

**- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్**



రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కిసాన్ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, రైతాంగ నేత, కిసాన్ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య 120వ జయంతి ఘంటసాల గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... త్యాగమే లక్ష్యంగా, సేవయే పరమావధిగా జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత రైతు నాయకుడు కిసాన్ వెంకటసుబ్బయ్య అన్నారు. రైతాంగ ఉద్యమాల్లో ఎన్నో కష్టనష్టాలు, ఇబ్బందులకు గురైనప్పటికీ చలించక రైతంగా శ్రేయస్సుకు జీవితాన్ని ధారపోశారని తెలిపారు. జమీందారీ వ్యతిరేక ఉద్యమాల నుంచి అనేక రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు.

చైతన్యరథం

# రైతులకు భారీ రాయితీతో ట్రాక్టర్లు పంపిణీ

- ఎంపీ కేశినేని ఆధ్వర్యంలో కార్యక్రమం
- పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

దేశానికి వెన్నుముక అయిన అన్నదాతకు సాయం చేయడం దేశాభ్యున్నతికి పాటుపడడమేనని విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నాని (శ్రీనివాస్) అన్నారు. విజయవాడలోని కేశినేని భవన్‌లో గురువారం ఎన్టీఆర్ జిల్లాలోని రైతులకు భారీ రాయితీతో ట్రాక్టర్లు పంపిణీ చేసిన సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ ఒక్కో ట్రాక్టర్ పై రూ. 1.40 లక్షలు రాయితీతో మొదటి విడతలో 25మంది రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా రైతు రథాల పేరిట భారీ సబ్సిడీతో రైతులకు చంద్రబాబు ట్రాక్టర్లు అందించారన్నారు. చిన్న, సన్న కారు రైతులకి లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో ట్రాక్టర్ తయారీ సంస్థలతో మాట్లాడి రైతులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం చేపట్టామన్నారు. దాదాపు వెయ్యి మంది రైతులకు ట్రాక్టర్లు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 2014 - 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పోలవరం, పట్టిసీమ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టిన చంద్రబాబు, వ్యవసాయ ఆధారిత ఆదాయం పెంచడం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతు ప్రతి సందర్భంలోనూ ఇబ్బంది పడుతూనే ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అతివృష్టి వల్ల, అనావృష్టి వల్ల, కొత్తగా వచ్చే అనేక రకాల తెగుళ్ల వల్ల, ఎరువులు అధిక ధరల వల్ల ఇబ్బంది పడుతున్నాడు. పంట పండించిన తర్వాత ధర పడిపోవటం వల్ల పూర్తిగా నష్టపోతున్నాడన్నారు. ఏ విధంగా చూసినా దేశంలో రైతాంగం అన్ని రకాలుగా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. వ్యవసాయంలో రైతుకు అన్ని విధాల ఉపయోగపడే కీలకమైన ట్రాక్టర్లను సబ్సిడీతో గతంలో 600 కు పైగా రైతులకు అందించామని చెప్పారు. ఇప్పుడు మరోసారి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని, రైతులు కులాలకి, మతాలకి, ప్రాంతాలకి అతీతంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మసాని సుబ్బారావు, సీనియర్ నాయకులు యలమంచిలి గౌరంగ బాబు, కోగంటి రామారావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య ఎంఎస్ బేగ్, విజయ్ బాబు ,



కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మినేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, మహంతి వాసుదేవరావు, గొగుల రమణ, గండూరి మహేష్, గుమ్మడి గురు ప్రసాద్, షేక్ మొహిద్దిన్, రాయల లీల ప్రసాద్, కోనేరు రాజేష్, దాసరి మల్లేశ్వరి, పొన్నం రవి,షేక్ వహీద్, గడ్డి కృష్ణారెడ్డి, పెద్దాపురం మధు, వాసిరెడ్డి ప్రసాద్, నర్రంనేని మురళి, దాసర ప్రభు, పట్టయ్య, మన్నెం శ్రీను, కొల్లిఅప్పారావు, రావూరి సాయి, రాఘవాపురం శివయ్య ఎక్కిరాల హనుమంతరావు, చిన్నసుబ్బయ్య , ఐలా మాజీ అధ్యక్షులు ఫొంద్రి ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి రాధాకృష్ణ, రాష్ట్ర బీసీ నాయకులు పేరపి ఈశ్వర్ , ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిశ్రం డానియల్, పరిశపోగు రాజేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ అమానుల్లా, షేక్ కరిముల్లా, హజరత్ , సుంకర కృష్ణమోహన్, దొడ్డ లక్ష్మణరావు, బొమ్మసాని ఉమా మహేష్, కందిమల్ల శేషగిరిరావు, కీసర వేణుగోపాల్ రెడ్డి, మైలవరం మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు, ప్రధాన కార్యదర్శి చల్లా సుబ్బారావు, తెలుగుత రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది ప్రఫుల్లచంద్ర, పిట్టా చైతన్య వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజు, ఐ టి డి పి అధ్యక్షుడు అద్దేపల్లి శివ, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య సీనియర్ నాయకులు దూది బ్రహ్మయ్య పిల్లాసుదర్శన్, సుభాని, గంగాధర్, నాగు, జిల్లా ప్రొఫెషనల్ వింగ్ సెక్రటరీ వసీం అక్రమ్, మైనారిటీ నాయకులు షేక్ హబీబ్, కరీముల్లా ,ఇమ్రాన్ అజీజ్ ఫయాజ్, సోను తెలుగు యువత నాయకులు తన్నీరు అజయ్, బుడ్డి జగన్ , దొడ్డ కిట్టు, బెజవాడ నాని, మల్లవరపు చైతన్య,సాదం నరసింహ యాదవ్, మాధవ, నాగబాబు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు

- వైసీపీ పాలనలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారు
- 'ఫీజు ఎక్కడ కంస మామ పోస్టర్' ఆవిష్కరణలో టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

ప్రజల జీవితాల్లో వెలుగులు అందించాల్సిన విద్యా వ్యవస్థ వైసిపి పాలనలో నిర్వీర్యం అవుతుందని, విద్యార్థుల జీవితాలతో సీఎం జగన్ చెలగాటం ఆడుతున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ధ్వజమెత్తారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ బాపట్ల పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఫీజు ఎక్కడ కంస మామా' అంటూ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు సక్రమంగా ఫీజురీయింబర్స్‌మెంట్ జరగడం లేదన్నారు. సగం మంది విద్యార్థులకు విద్యా ఎగ్గొట్టారని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ధ్వజమెత్తారు. వసతి దీవెన పేరుతో వంచనకు పాల్పడుతున్నారని, అమ్మఒడి వంటి పథకాలు అందరికీ వర్తించడం లేదన్నారు. ఇలా సీఎంజగన్‌రెడ్డి విద్యార్థులను నయవంచన చేస్తున్నారన్నారు. తెలుగుదేశం హయాంలో హాస్టల్ విద్యార్థులకు రూ.18,500 ఇస్తే జగన్‌రెడ్డి రూ.15 వేలు




ఇస్తున్నారన్నారు. నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ ఏర్పాటు చేయలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రాథమిక విద్య అధమ స్థాయికి తొక్కేశారన్నారు. ప్రాథమిక విద్య దేశంలో ఏపీ 19వ స్థానంలో ఉందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను నీచంగా చూసే పరిస్థితి ఉందన్నారు. 8000 గవర్నమెంట్ స్కూల్స్‌ని జగన్ ప్రభుత్వం మూసి వేసిందన్నారు. నాడు-నేడు పేరుతో కోట్ల రూపాయలు కొట్టేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ బేసిక్ ఫౌండేషన్ సర్వేల్లో 29వ స్థానంలో ఉందన్నారు. 3.90 లక్షల మంది గవర్నమెంట్ స్కూల్లో చేరకుండా అడ్మిషన్ తగ్గిపోయాయన్నారు. ఉన్నత విద్యలలో తక్కువ అడ్మిషన్స్ రోజు రోజుకు తగ్గిపోతున్నాయన్నారు. వైసిపి పాలనలో మాతృ భాష తెలుగు కనుమరుగయ్యేలా ఉందన్నారు. ముఖ్యమంత్రి అవగాహన లేకపోవడం వల్ల ఇలాంటి దుస్థితి వచ్చిందన్నారు. ఎయిడెడ్ స్కూల్స్ ఆస్తులు కొట్టడానికి ఆ స్కూల్స్‌ని చాలా వరకు మూసివేశరని అన్నారు. విదేశీ విద్య ద్వారా.. 230 మందికి మాత్రమే సహాయం అందించారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక, విద్యను పూర్తిగా నాశనం చేసిందన్నారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు గొల్లపూడి శ్రీనివాసరావు,దేవేందర్ బాలాజీ,తలశీల మోహన్,టి.ఎన్.ఎస్.ఎఫ్ సోషల్ మీడీయ కో ఆర్డీనేటర్ మహేంద్ర, గుమ్మడి సాయి, సాయిరామ్, సునీల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందించాలి

▼ **కర్నూలులో సోమిశెట్టి ఆధ్వర్యంలో ఫీజు ఎక్కడ కంస మామ పోస్టర్ ఆవిష్కరణ**

ఏపీలోని విద్యార్థులకు కె.జి నుంచి పి.జి వరకు ఉచిత విద్య అందించాలని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జగన్‌కు పరిపాలన చేతకాక, అన్ని రంగాలతో పాటు విద్యారంగాన్ని కూడా సర్వనాశనం చేశారని మండిపడ్డారు. గురువారం జిల్లా తెలుగుదేశంపార్టీ విద్యార్థి విభాగం టి.యన్.యస్.యఫ్ అధ్యక్షులు జి. రామాంజనేయులు విద్యార్థుల సమస్యలపై రూపొందించిన వాల్ పోస్టర్‌ను టీడీపీ నేతలు రామాంజనేయులు, ఆకెపోగు ప్రభాకర్‌లతో కలిసి సోమిశెట్టి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాణ్యమైన విద్య నందివ్వడంలో రాష్ట్రం మూడవ స్థానంలో ఉంటే ప్రస్తుతం జగన్ హయాంలో 19వ స్థానానికి దిగజార్చారనీ, దేశంలో 29వ స్థానానికి దిగజార్చారు. పి.జి.లో అన్ని రాష్ట్రాలలో అడ్మిషన్లు జరుగుతుంటే, ఏ.పి.లో మాత్రం విద్యార్థుల సంఖ్య తగ్గుతూ పోతుందనీ, జగన్ పుణ్యమా అంటూ ఏ.పి. విద్యార్థులు కనీసం తెలుగు చదవడంలో కూడా వెనుకబడిపోయారని వివిధ నివేధికలు వెల్లడిస్తున్నాయంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఏ స్థాయిలో ఉందో తేటతెల్లమౌతుందన్నారు. 10వ తరగతిలో చంద్రన్న హయాంలో 92.90శాత. ఉత్తీర్ణత సాధిస్తే జగన్ రెడ్డి హయాంలో సరాసరి 69.76శాతానికి దిగజారింది. ఆంగ్లం మోజులో తెలుగుభాషకు తూట్లు పొడుస్తున్నారు. ఇప్పటి వరకు ఒక్క డి.యస్.సీ లేదు. 50,896 టీచర్ పోస్టులు బర్తీచేయలేదు. ఉపాధ్యాయ నియామకాలు జరుగకుండా రెండువేల కోట్లు తీసుకునేందుకు జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధ్యాయులచే మద్యం షాపుల దగ్గర మద్యం అమ్మించిన హీన చరిత్ర జగన్‌రెడ్డిదని గుర్తుచేశారు. ఎయిడెడ్ విద్యాసంస్థల భూములను లాక్కొని పేద విద్యార్థులను రోడ్డున పడేసేందుకు జగన్రెడ్డి సిద్దమయ్యారన్నారు. 8 వేల పాఠశాలల మూసివేతతో 11లక్షల మంది విద్యార్థులను



విద్యకు దూరం చేసి రోడ్లపాలు చేశారు. విదేశీ విద్యా పథకం ద్వారా గత టిడిపి ప్రభుత్వం 5 వేల మందిని విదేశాలకు పంపిస్తే జగన్రెడ్డి కేవలం 213 మందితోనే సరిపెట్టారు. నాడు నేడు పేరుతో ప్రభుత్వ ఖజానాను దోచుకున్న వై.సి.పి. నేతలు. 84లక్షల మందికి అమ్మఒడి ఇస్తాననీ, కేవలం 44లక్షల మందికే పరిమితం చేశారు. ఏటా అమ్మఒడి ఇస్తాననీ 2021-2022 సంవత్సరానికి నామం పెట్టి. రూ.15వేలు అమ్మఒడి ఇస్తాననీ రూ.13లు మాత్రమే చెల్లించారు. నాలుగేళ్లలో అమ్మఒడికి ఖర్చుచేసింది కేవలం 19,617 కోట్లు మాత్రమే. కానీ నాన్న బుడ్డిద్వారా రూ. 66,423 కోట్లు దోచుకున్నారని అన్నారు. తెలిపారు. ఫీజు రియింబర్స్ మెంట్ను విద్యాదివేన పేరుతో పక్కదారి పట్టించి 6 లక్షల మందికి ఫీజు రియింబర్స్మెంట్ అందకుండా ఆంక్షలు విధించారు. పి.జి. విధ్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ ఎగ్గొట్టారు. 2 లక్షల మందికి పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. వసతి దీవెన కింద రూ. 20 వేలు అని చెప్పి ఏ ఒక్క సంవత్సరం రూ. 10 వేలకు మించి ఇవ్వలేదనీ, నాలుగు సంవత్సరాలలో వసతి దీవెన కింద దాదాపు రూ.2 వేల కోట్లు బకాయిలుపెట్టారు. ఇలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసినందున ఇప్పటికైనా రాష్ట్ర విద్యార్థిని, విద్యార్థులు మేలుకొని అను నిత్యం విద్యాభివృద్ధికి, రాష్ట్ర భవిష్యత్తు కృషిచేసే చంద్రబాబునాయుడు కి అండగా నిలిచి, జగన్మోహన్రెడ్డిగారికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

# నక్కలగుట్ట ఇంటి స్థలాల ఆక్రమణపై పార్థసారథి ఫైర్




సత్యసాయిజిల్లా సోమందేపల్లి సమీపంలోని నక్కలగుట్ట (చౌడేశ్వరీకాలనీ లో ఇంటి స్థలాలు అన్యక్రాంతం ఔతున్నాయని, గతంలో మొదటి విడతలో 601 పట్టాలు, తరువాత 305 పట్టాలు నిరుపేదలకు ఇచ్చామని, ఐతే నేడు శంకరనారాయణకు భయపడి అధికారులు ఈ అక్రమాన్ని పట్టించుకోవడం లేదని. ఈ విషయంపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాననీ మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. నక్కలగుట్టలో శంకరనారాయణ అనుచరులు,వారి తొత్తులు ఒక్కక్కరు నాలుగు ప్లాటులు కబ్జాలు చేసి ఒకో ప్లాటు లక్ష నుండి రెండు లక్షల వరకు అమ్ముకుంటున్నారని ఇప్పుడు స్థలాలను కబ్జా చేసిన కబ్జాదారులకు ఇదే నా హెచ్చరిక, భవిషతులో మీరు నేడు ఆక్రమించిన స్థలాన్ని మేం వదలం, అక్రమార్కుల కథ ముగించి ఆ స్థలాలను నిరుపేదలకు ఖచితంగ అందిస్తామన్నారు. ఇపుడు స్థలాలు ప్లాటులు కబ్జా చేసిన చోట ఎటువంటి నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కొరుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దలింగప్ప భానుకీర్తి, సంజీవరెడ్డి, రామకృష్ణ, నీరుగంటి చంద్ర, మాగేచెర్వు సర్పంచ్ నరసింహ, వీ. సూరి. దండోరా సూరి, కిష్టప్ప అశ్వార్థ, గుట్టే గోవిందు, నాగమణి, వడ్డి శివప్ప, నిమ్మకాయల రామాంజి నాగరాజు యాదవ్, మైలర్ అమర్నాథ్, తూముకుంట బాలు, డీర్ సోము, కదిరేపల్లి నరసింహ మూర్తి, మహేంద్ర బోరుగోపాల్, నవీన్ రంగనాగోపాల్, సుబ్బు శీనా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను దిగజార్చారు

**- కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు యనమల శివరామకృష్ణ**

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విద్యావ్యవస్థను అధమ స్థాయికి దిగజార్చారని కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు యనమల శివరామకృష్ణ మండిపడ్డారు. ఫీజు ఎక్కడ కంసమామ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ పథకం పక్కదారి పట్టించి విద్య దీవెన అని తీసుకొచ్చి రాష్ట్రంలో కేవలం 10 లక్షల విద్యార్థులకు విద్యాదీవెన పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. స్కాలర్‌షిప్పులు ఆపేసి అమ్మ ఒడి కింద కేవలం కుటుంబంలో ఒక్కరికే 13000 ఇస్తూ జగన్ పేద విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. విద్యా వసతి కింద ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 20,000 ఇస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి కేవలం 10000 రూపాయలే విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ విధంగా పేద విద్యార్థులను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల పాలిట కంసమామగా తయారయ్యాడన్నారు. ఇప్పటికైనా



ప్రభుత్వం కళ్లు తెరిచి పేద విద్యార్థులను ఆదుకోవాలని, విద్యా దీవెన, విద్యా వసతి అమ్మ ఒడి పథకాలను అమలను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పక్కుర్తి వంశీకృష్ణ, తుని పట్టణ ప్రధాన కార్యదర్శి మళ్ళ గణేష్, తుని నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిబ్బ శ్రీను, తుని నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అల్లు రాజు, చందక గురుమూర్తి ,సాకా రామకృష్ణ, మామిడి దాసు, తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అప్పుడు ముద్దులు.. ఇప్పుడు పిడిగుద్దులు

- కరెంట్ చార్జీల పెంపుపై టీడీపీ నెల్లూరు సిటీ ఇంచార్జి కోటంరెడ్డి విమర్శ
- ఒక్క ఛాన్స్ ఉంటూ అధికారంలోకి వచ్చి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు
- ట్రూ అప్ చార్జీల పేరుతో బాదేస్తున్నారు
- 300 యూనిట్స్ కంటే ఎక్కువ వాడితే పింఛన్ తీసేస్తున్నారు
- రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల పింఛన్లను ప్రభుత్వం తొలగించింది
- పెంచిన చార్జీలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు అల్లాడుతున్నారు..
- నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి..
  కరెంట్ చార్జీలు కూడా పెంచితే సామాన్యులు ఎలా బతకాలి..?
- కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ భవన్ ఎదుట
  కోటంరెడ్డి ఆందోళన, వినతి పత్రం అందజేత



నెల్లూరు: అధికారం కోసంపాదయాత్రలో అందరికీ ముద్దులు పెట్టిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత చార్జీల పేరుతో పిడి గుద్దులు గుద్దుతున్నారని టీడీపీ నెల్లూరు సిటీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మండి పడ్డారు.. ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసిన చందాన.. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై పడుతున్న అదనపు భారాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు విద్యుత్ భవన్ ఎదుట గురువారం ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కోటంరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు ట్రూఅప్ చార్జీలను 8 సార్లు పెంచారని, దాని ద్వారా ప్రజలపై వేల కోట్ల అదనపు భారం పడుతోందన్నారు. 300 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ వాడకం పెంచి పింఛన్లు రాకుండా చెయ్యాలని సీఎం జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.. రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల పింఛన్లను తొలగించారని ఆయన గుర్తు చేశారు.. జగన్ రాష్ట్రాన్ని పాలించకుండా వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు.. పథకాల కింద ఏడాదికి 15 వేలు ఇస్తూ.. ఒక్కో కుటుంబం వద్ద నుంచి 80 వేలు వివిధ రూపాల్లో వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.. జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి కాబట్టే మరోసారి ట్రూఅప్ చార్జీలను పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన జగన్, వారి ఛీత్కారానికి గురవుతున్నారన్నారు. వెంటనే పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మమిడల మధు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్స్ అధ్యక్షులు, వార్డ్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగం సురేష్, కొమ్మూరి కనకరావు నోరు అదుపులో పెట్టుకోవాలి

- టీడీపీని విమర్శిస్తే సహించేది లేదు
- వైసీపీలోని దళితులు బానిసల్లా బతుకుతున్నారు




టీడీపీ మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడంతో వైసీపీ నాయకులకు వణుకు పట్టుకుందని మంగళగిరి దళిత నాయకులు విమర్శించారు. మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో గురువారం సాయంత్రం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు, పట్టణ కార్యదర్శి కొదముల సురేష్, దుగ్గిరాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వినపాటి కరుణాకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. నందిగం సురేష్, కొమ్మూరి కనకరావులు టీడీపీపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నందిగం సురేష్ అతని అనుచరుడు ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ పేరుతో ఉద్యోగం ఇస్తామని చెప్పి సొంత పార్టీలోని ఎస్సీల నుంచే లక్షలు కొట్టేశారని విమర్శించారు. రాజధానిలో అరటి తోటలను తగలపెట్టించావు, రాజధాని రోడ్లు తవ్వి కంకర అమ్ముకున్నావు, ప్రస్తుతం ఇసుక, మట్టి దోపిడీకి పాల్పడుతున్నావు అని నందిగం సురేష్ పై విమర్శలు గుప్పించారు. నాలుగేళ్ల పాలనలో వైసీపీ మాదిగలకు ఏం చేశారో చెప్పే ధైర్యం నందిగం సురేష్ కు ఉందా అని టీడీపీ నేతలు ప్రశ్నించారు. నందిగం సురేష్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన కారులోనే కొమ్మూరి కనకరావు ఇప్పటికీ తిరుగుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ చైర్మన్ గా ఉండి ఒక్కరికైన కార్పొరేషన్ నుంచి సైకిల్ అయిన ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి జైలుకు పంపినప్పుడు మీ దళిత పౌరుషం ఏమయ్యిందన్నారు. పదవుల కోసం మాదిగ జాతిని తాకట్టు పెట్టిన వారు జాతి గురించి మాట్లాడితే నవ్వొస్తుందన్నారు. మాదిగలకు అన్యాయం జరిగినా, దళితులు మాన, ప్రాణాలు, ఆస్థులు కోల్పోతున్నా.. హక్కుల కోసం వైసీపీలోని మాదిగలు మాట్లాడకపోయినా చంద్రబాబు ను ఎదురించేందుకు నందిగం సురేష్ లాంటి వ్యక్తులు మాదిగల ఆత్మగౌరవం మంట గలుపుతున్నారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో జీవో 25 తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తే, నేడు ఈ జీవోను జగన్ రెడ్డి తుంగలో తొక్కి మాదిగలకు అన్యాయం చేశారన్నారు. చంద్రబాబు 2000-2004 వరకు వర్గీకరణ అందించి మాదిగల కు న్యాయం చేశారని పేర్కొన్నారు. 40 సంవత్సరాలలో రాని ఉద్యోగాలను కేవలం 4 సంవత్సరాలలో మాదిగలకు ఇచ్చినట్లు తెలిపారు. 2004 తర్వాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి వర్గీరణ తీసేసి మాదిగలకు అన్యాయం చేశారని ఎద్దేవా చేశారు. సామాజిక న్యాయం కోసం, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగల వాట కోసం అనేక మంది పోరాటాలు చేసి అశువులు బారి, అక్రమ కేసుల్లో చిక్కుకున్న వారికి అండగా నిలబడి సామాజిక న్యాయాన్ని అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మొట్ట మొదటి సారిగా డప్పు కళాకారులకు, చర్మకారులకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీదే నన్నారు. దళితుల్లో అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించి నంటువంటి ఘనత చంద్రబాబు నాయుడుది అని వాఖ్యనించారు. మాదిగలకు రాజకీయంగా ఆర్థికంగా చైతన్యం అవ్వాలంటే కేవలం అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అన్నారు. మాదిగలంతా ఐక్యంగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ముల్పూరు లెవిన్, ఈపూరి పెద్దాబ్బాయి, మల్లవరపు కోటేశ్వర రావు, వల్లబాపురం పీటర్ పాల్, వడ్డేశ్వరం అబ్రహాం, కొడవలి ఆనంద్, ఈపూరి రవి, బేతపూడి మల్లేశ్వరావు, వరికూటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి

- పల్లె రఘునాథ్ రెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపించాలి

వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గంతో పాటు టీడీపీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, పల్లే రఘునాథ్‌రెడ్డిని అత్యంత భారీ మెజార్టీని గెలిపించి శాసనసభకు పంపించాలని హిందూపూర్ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య వ్యాఖ్యానించారు. గురువారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బీసీ సెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. మహానాడులో చంద్రబాబు ప్రకటించిన, "భవిష్యత్తుకు గ్యారంటీ "పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వడ్డెర సాధికార రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, రాష్ట్ర కురభ సాధికార కన్వీనర్ రమణ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కోళ్లకుంట ఆంజనప్ప, రాష్ట్ర కన్వీనర్ గాండ్ల విశాలక్ష్మి, మరియు పుట్టపర్తి పంచాయతీ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

▼ నూజివీడులో టీడీపీ మినీ మేనిఫెస్టోపై ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ప్రచారం

ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండలం, ఆరుగొలనుపేట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్ల నుండి అవ్వ-తాతల వరకు ప్రతి ఒక్కరికి మేలు చేసేలా చంద్రబాబు టిడిపి మేనిఫెస్టోలో నిర్ణయం తీసుకున్నారని అన్నారు. 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువు కుంటుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు దీపం పథకం కింద ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఇప్పటివరకు జగన్‌రెడ్డి సహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని వైసిపి నాయకులకు టిడిపి మేనిఫెస్టో ముచ్చెమటలు పట్టి స్తోంద న్నారు. జగన్‌రెడ్డి రైతు పథకాలకు మంగళం పాడి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసాని తన ఖాతాలో కలుపు కున్నాడని బందు సేద్యం పంట ప్రోత్సాహకాలు పంటల బీమాలను ఎత్తివేసాడని అలా కాకుండా చంద్రన్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద 20,000 ఆర్థిక సహాయం అందించేం దుకు నిర్ణయం తీసుకొని ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చారన్నారు. వీటితోపాటు నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3000 రూపాయలు వచ్చే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆదేవిధంగా ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం మాదిరిగా బీసీలకు ప్రత్యేకంగా రక్షణ చట్టం ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తాం అన్నారు. ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేసి ప్రతి ఒక్క వర్గానికి మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటారన్నారు. ఇక నూజివీడు నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టేందుకు నిర్ణయం తీసుకో వడం పేదలకు నూతన గృహ నిర్మాణాని కి కావాల్సిన చర్యలు చేపట్ట డం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలలో అర్హులైన ప్రతి ఒక్క రికి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని ముద్దరబోయిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు వురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాస్తవాలను బొమ్మి ఇజ్రాయిల్ వక్రీకరించారు

- టీడీపీ హెచ్‌ఆర్‌డీ సభ్యుడు నేదునూరి వీర్రాజు

శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ వాస్తవాలను బాగా వక్రీకరించారని టీడీపీ హెచ్‌ఆర్‌డీ సభ్యుడు దళితరత్న నేదునూరి వీర్రాజు ఒక ప్రకటనలో విమర్శించారు. ఇజ్రాయిల్ 2012 వరకూ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారన్నారు. అప్పట్లో పంచాయతీ ఉప సర్పంచ్‌గా చేసి తెలుగుదేశం పార్టీయే రాజకీయ పునాది వేసిన విషయాన్ని ఇజ్రాయిల్ మర్చిపోయారన్నారు. చంద్రబాబు నాయుడు అనని మాట అన్నట్లుగా ఆధారాలు లేకుండా ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో మేమేమీ ఎస్సీ ఎస్టీలం కాదు మీరు మా దగ్గరకు రావచ్చు అంటూ వైసీపీ నాయకురాలు రోజా అన్నప్పుడు ఇజ్రాయిల్ ఏ కలుగులో దాగున్నారో అని విమర్శించారు. ఇక మాస్కు అడిగితే పిచ్చోడని ముద్రవేసిన డాక్టర్ సుధాకర్ దళితుడు కాదా? రాజా నగరంలో వైసీపీ వారు గుండు కొట్టించిన వరప్రసాద్ దళితుడు కాదా? జడ్జి రామకృష్ణ దళితుడు కాదా? అని ప్రశ్నించారు. అంతెందుకు మీతోపాటు శాసనమండలికి ప్రాతినిధ్యం వహిస్తున్న అనంతబాబు సాక్షాత్తు అతని



అతని కారు డ్రైవర్ వీది సుబ్రహ్మణ్యాన్ని అతి దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసిన సమయంలో మీ నోరెందు కు పగలలేదని ప్రశ్నించారు. ఇక మీరు మీ మ్యానిపేస్టో ని 99.5 % అమలు చేసామని చెప్తున్నారు.. ఈ విషయం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ పార్టీ మ్యానిపేస్టోలో మద్యపాన నిషేశమన్నారు.. ఇప్పుడు మద్యంపై వచ్చే ఆదాయంపైనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారను విమర్శించారు. ఇక ప్రతీ జనవరికీ మెగా డిఎస్సీ అన్నారు.. ఇప్పటీ వరకూ ఆ డిఎస్సీ అంటే ఏమిటో మీ పార్టీకి అర్థం కాలేదేమోనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల గృహాలు నిర్మిస్తామన్నారు.. ఇప్పటీ వరకూ అయిదు తప్ప ఆరోది పూర్తి కాలేద న్నారు. ఇక మీరు అదికారంలోకి వచ్చాక 27 ఎస్సీ సంక్షేమ పథకాలు రద్దు చేసారు.. బహుశా మీరు ఎస్సీలపై వ్యతిరేకతతో ఎస్సీ పథకాలు రద్దుచేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టాలని అనుకుని అలా పెట్టలేక, ఇప్పు డు రద్దు చేసి 99.5 శాతం మ్యానిపేస్టో అమలు చేసామని డబ్బాలు కొడుతున్నారేమోనని ఎద్దేవా చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌ను మూడుగా విభజించి ఇప్పటీ వరకూ ఒక్క కార్పొరేషన్‌కు కనీసం రూపాయి అయినా నిధులు ఇచ్చారా అని ప్రశ్నించారు. మీ పార్టీలో సోదర మాల సామాజిక వర్గానికి 21 ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చి మాదిగలకు 8 శాతం టిక్కెట్లు ఇచ్చినప్పుడు సామాజిక న్యాయం చెయ్యమని మీ పార్టీ అధినాయకత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మినీ వర్గీకరణగా భావించి విడుదల చేసిన జి.వో నంబర్ 25 ను అమలు చెయ్యమని ఎప్పుడైనా మీపార్టీని డిమాండ్ చేసారా అని ప్రశ్నిస్తుంచారు.

## పేదల్ని ధనికుల్ని చేయడమే టీడీపీ లక్ష్యం

- విజయవాడలో ఇంటింటికి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన బోండా ఉమా

మహానాడు వేదికగా టీడీపీ విడుదల చేసిన మొదటి విడత మ్యానిఫెస్టోలోని అంశాలు పేద, మధ్య తగరతి ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని, సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం విజయవాడలోని దుర్గాపురం 27వ డివిజన్ నందు చేపట్టిన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీకి మాత్రమే సంపద పెంచడం ఎలాగో తెలుసు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 'విజన్2020' తో సంపదసృష్టికి బీజం వేసింది చంద్రబాబేనన్నారు. అదే స్ఫూర్తితో నేడు "పూర్ టు రిచ్"పథకం ద్వారా మన రాష్ట్రంలో సంపదను సృష్టించి పేదలకు పంపిణీ చేయాలనేదే చంద్రబాబు విజన్ అని... ఉమా పేర్కొన్నారు. నవరత్నాలపై జగన్‌రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి. జాబ్



క్యాలండర్... సాక్షి క్యాలండర్‌గా మార్చేశారు. సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ కూడా లేదన్నారు. రాష్ట్రంలో జీతాలు, పెన్షన్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఒక్క చాన్స్ పేరుతో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టిందన్నారు. ఇంకా ప్రజలు అమాయకులనే భ్రమలో ధీమాతో తాను ఏమి చెప్పినా నమ్ముతారనుకుంటు న్నారు. అందులో భాగంగానే పేదలు-పెత్తందారులంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ మాటలు విని మోసపోయిందుకు ప్రజలు సిద్ధంగా లేరని బోండా ఉమా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కాకాణీ... రేపు అనంతసాగరం వస్తావా..

## లేదంటే పాదయాత్రకు ఎదురు నడుస్తావా : సోమిరెడ్డి

- యువగళం పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి వైసీపీ నేతలకు కడుపు మండిపోతోంది
- జగన్ రెడ్డిలా వారానికి నాలుగు రోజులు చేసిన యాత్ర కాదు మాది
- 45 డిగ్రీల ఎండలోనూ ప్రజల కష్టనష్టాలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ సాగుతున్న యాత్ర
- పల్లెల్లో ఎల్ఈడీ లైట్లు, సిమెంట్ రోడ్లు, ఐటీ పెట్టుబడులు.. ఇలా ఏది అనుకున్నా గుర్తుకొచ్చేది లోకేష్ బాబు
- నీ బ్రాండ్ ఏమైనా ఉందా అంటే...కోర్టులో దొంగతనం
- లోకేష్ బాబు కాలిగోటికి కూడా సరిపోని నువ్వు ఆయనను విమర్శిస్తావా కాకాణీ



నెల్లూరు: వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో గురువారం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ ప్రజలు బ్రహ్మరథం పట్టిన తర్వాత వారి ఆశీస్సులు అందుకుని మంగళవారం సాయంత్రం లోకేష్ బాబు నెల్లూరు జిల్లాలోకి అడుగుపెట్టారన్నారు.సింహపురి గడ్డపైకి అడుగుపెట్టిన రోజే ప్రజలు వేలాదిగా తరలివచ్చి లోకేష్ బాబును ఆశీర్వదించారు.జిల్లా సరిహద్దులో ఊరువాడ లేని అటవీ ప్రాంతానికి 3500కు పైగా వాహనాల్లో జిల్లా నలుమూలల నుంచి ప్రజానీకం వచ్చి స్వాగతం పలికారు.లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు నెల్లూరు జిల్లాలో మొదటి రోజే వచ్చిన స్పందన చూసి కాకాణికి కడుపు మండిపోతోందన్నారు. అందుకే అనుచిత విమర్శలు చేస్తున్నారన్నారు. రేపు సాయంత్రం అనంతసాగరంలో లోకేష్ బాబు సభ ఉంది రా అక్కడికి...ఎంత మంది వస్తారో వచ్చి లెక్కేసుకో...లేదంటే మా పాదయాత్ర లో ఎదురునడిచి చూడు అని సవాల్ విసిరారు. ఆత్మకూరులో అడుగుపెట్టిన రెండో రోజే లోకేష్ బాబు రైతులతో సమావేశం నిర్వహించి వారి కష్టనష్టాలు తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాణి ఏనాడైనా రైతులతో చర్చా వేదిక పెట్టిన పాపాన పోయారా అని ప్రశ్నించారు. వ్యవసాయ మంత్రిగా రైతులతో మాట్లాడే దమ్ము, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం కాకాణికి లేవన్నారు. ఈ ఏడాది కరీఫ్, రబీ సీజన్లలో కలిపి రాష్ట్రంలో 49 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయలేకపోయారన్నారు. పొరుగునే ఉన్న తెలంగాణాలో ఒక్క పంటకే 70 లక్షల టన్నులు కొనుగోలు చేశారన్నారు. ఏపీలో రైతులకు ఇంకా రూ.2 వేలు కోట్లు బకాయిలు చెల్లించాల్సి వుందన్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలో మిల్లింగ్ చార్జీలు రూ.112 కోట్లు, హమాలీలు, రవాణాకు రూ.12 కోట్లు బకాయివున్నందుకు సిగ్గుపడాలన్నారు.

**లోకేష్ జనంలో కలిసిపోయారు.**

జగన్ రెడ్డిలా వారంలో నాలుగు రోజులు నడిచి, ప్రతి శుక్రవారం కోర్టులో నిలబడి శని, ఆదివారాల్లో విరామం ఇవ్వలేదన్నారు. రాయలసీమలో 45 డిగ్రీల ఎండలోనూ ఒక్క రోజు కూడా విరామం లేకుండా లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగించారన్నారు. లోకేష్ బాబు పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఏడ్వడం కాదు.. రైతులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**జిల్లాలో రైతులకు ఏం ఒరగబెట్టారు**


కాకాణి మంత్రి అయిన తర్వాత సాధించిందేమైనా ఉందా అంటే...టీడీపీ ప్రభుత్వ హయాంలో దిగ్విజయంగా అమలు చేసిన బిందు, తుంపర్ల సేద్యాన్ని మూతేయడం, సూక్ష్మపోషకాల పంపిణీ నిలిపివేత, భూసార పరీక్షలకు స్వస్తి, యాంత్రీకరరణకు సెలవు పలకటమేనన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 2017-18లో మైక్రో ఇరిగేషన్ కోసం రూ.1290 కోట్లు ఖర్చుపెట్టాం. యాంత్రీకరణకు రూ.670 కోట్లు వెచ్చించాం..భూసార పరీక్షలు నిర్వహించి అవసరమైన సూక్ష్మపోషకాలను ఉచితంగా రైతులకు అందించాం. రెండేళ్లలో రైతులకు వ్యక్తిగతంగా 23,500 ట్రాక్టర్లు అందజేశాం. రైతులు కోరుకున్న కంపెనీలో ట్రాక్టర్ కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించాం..ఈ రోజు మీరెన్ని ట్రాక్టర్లు ఇచ్చారు..ఆ రోజు రేటెంత..ఈ రోజు మీరెంత పెంచారని ప్రశ్నించారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో అప్పటి మంత్రి కన్నబాబైనా, నేటి మంత్రి కాకాణైనా కనీసం ఒక్క రోజైనా రైతుల కష్టాలు తెలుసుకునే ప్రయత్నం చేశారా అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంత దారుణంగా విఫలమైన వ్యవసాయ శాఖ మంత్రి మరొకరు లేరన్నారు. తోడేరు చెరువులో మట్టి అక్రమంగా ఎత్తివేసి పెట్టిన గుంతలతో సొంతూరికి చెందిన ఆరుగురు బిడ్డల చావుకు కారణమయ్యావు...ఇప్పుడు మళ్లీ కనుపూరు చెరువులో వ్యాపారం మొదలుపెట్టావని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర బ్రహ్మాండంగా జరిగిందంట.. అందుకునే పొదలకూరులో ఆయన విగ్రహం పెట్టకుండా అడ్డుకున్నావ్.. జగన్ రెడ్డి పాదయాత్రకు ఆటంకాలు కల్పించావ్...ఈ విషయాలు మాకన్నా మీ బావ కోటంరెడ్డికి బాగా తెలుసునని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన విద్యావంతుడు, ఒక సీఎంకు మనుమడు, మరో సీఎంకు కుమారుడైన లోకేష్ బాబు. ఈ రోజు ప్రజల కష్టనష్టాలు తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ హీరోగా నిలిచారన్నారు. నీ మాదిరిగా కోర్టు దొంగ కాదు..నీ మాదిరిగా దళితుల భూములు ఆక్రమించుకునే వ్యక్తి కాదు. నీ మాదిరిగా కల్తీ మద్యం కేసులో సహచర ముద్దాయిలు జైళ్లలో చచ్చిపోయిన పరిస్థితి లోకేష్‌కు లేదన్నారు. గ్రావెల్, మట్టి, ఇసుక చివరకు బూడిదను కూడా వదిలిపెట్ట కుండా దోచుకోవాల్సిన అవసరం ఆయన కు లేదని చురకలు వేశారు. ప్రభుత్వంలో రొటీన్ గా అమలయ్యే కార్యక్రమాలు కాకుండా జిల్లాలో తమరి బ్రాండ్ ఏమిటో చెప్పండి. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి ఏందని ప్రశ్నిస్తున్నావా..వెళ్లి టిడ్కో ఇళ్లు చూడు...అభివృద్ధి కనిపిస్తుంది. ఒక్క నెల్లూరు జిల్లాలోనే మా హయాంలో 70 వేల ఇళ్లు నిర్మిస్తే వాటిని పేదలకు అప్పగించడానికి మీకు మనస్సు రాలేదు. సొంత నియోజకవర్గంలోని యూనివర్సిటీ లో స్థానిక సంస్థలపై రీసెర్చ్ చేసి పి.హెచ్.డీ తీసుకున్నావంట కదా అని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం రాగానే పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచ్ లను డమ్మీ చేయడం, రివర్స్ బటన్ నొక్కి 14,15వ ఆర్థిక కమిషన్ నిధులను వెనక్కిలాక్కోవడం, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులెవరో ప్రజలకు తెలియని పరిస్థితి తెచ్చారు. ఈ అంశాలపై నువ్వు చేసిన రీసెర్చికి ఆ యూనివర్సిటీ వాళ్లు పి.హెచ్.డీ ఇచ్చారా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖలో ఒక్క రూపాయి పనిచేయకుండా రూ.100 కోట్లు భోంచేసిన తమరికి పి.హెచ్.డీ, 8 కేసుల్లో నిందితుడికి పి.హెచ్.డీ, కల్తీమద్యం పోసి ప్రజల ప్రాణాలు తీసి నాలుగు కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తికి పీ.హెచ్‌డీ, కోర్టులో ఫైళ్లు లేపేసిన వ్యక్తికి పి.హెచ్.డీ అని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. లోకేష్ బాబు కాలిగోటికి పనికిరాని కాకాణీ....నువ్వా మాట్లాడేది. అగ్రికల్చర్ స్మార్ట్ మీటర్లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నా రాష్ట్రంలో అమలు చేస్తూ వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారు. ఆ కుంభకోణంలో నీ వాటా ఎంత అని ప్రశ్నించారు. ఆగ్రోస్ లో జరిగిన భారీ కుంభకోణంలోనూ వ్యవసాయ శాఖ మంత్రిగా నీ హస్తం లేదా అన్నారు. నిన్ను మంత్రిగా ఈ రాష్ట్రంలో ఎవరూ గుర్తించలేదు. నీకు దమ్ముంటే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించు. ప్రతి పల్లెల్లో వెలిగే ఎల్ఈడీ లైట్లు చూసినా, ఐటీ పెట్టుబడులు గమనించినా లోకేష్ బాబు గుర్తుకొస్తారు. అవన్నీ మంత్రిగా ఆయన బ్రాండ్లు. నీకు మంత్రిగా బ్రాండ్ ఏమైనా ఉందే అంటే కోర్టులో ఫైళ్లు లేపేయడం ఒక్కటే. సమావేశంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమనాయుడు పాల్గొన్నారు.





'పలకరింపు' కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి మండలం జల్దాం పైడిపాల, అంపాడ, చాకిరేవుపాలెం గ్రామాల్లో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ వరుపుల సత్యప్రభ రాజా పర్యటించారు.

చైతన్యరథం


అతను వైసీపీ కార్యకర్త
అయితే ఏంటి?
దళితుడు.. చంపెయ్..
జగన్ రెడ్డి పాలనలో దళితులకు ప్రాణభయం
నాలుగేళ్లలో వెయ్యింతలైన కుల వివక్ష
జగన్ రెడ్డి సొంత ఇలాకాలో దళితుడైన
కృష్ణయ్యను కర్రలతో కొట్టి చంపారు
ముఖ్యమంత్రి ఇలాకాలో
దళితుడి దారుణ హత్య
నిందితుడు ఉత్తమారెడ్డి.. మరో ఇద్దరి అరెస్టు